Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 9398191920.

సంపుటి : 01 సంచిక : 170 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ ఆదివారం13-07-2025 పేజీలు :12 వెల :2/-

## ఆగస్టు 1 నుంచి ఆ దేశాలపై 30 శాతం సుంకాలు : ట్రంప్




**అమెరికా :** అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పలు దేశాలపై మళ్లీ సుంకాల మోత మోగించారు. మెక్సికో తోపాటు ఐరోపా యూనియన్ (ఈయూ) దేశాల నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై 30 శాతం సుంకాలు విధించారు. ఆగస్టు 1 నుంచి ఇవి అమలు లోకి వస్తాయని ప్రకటించారు. అమెరికాతో ప్రధాన వాణిజ్య భాగస్వామ్య దేశాలపై ట్రంప్ భారీగా సుంకాలు విధించడం విశేషం. ఈ విషయాన్ని తెలియజేస్తూ ఈయు కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాండెర్ లెయెన్, మెక్సికో అధ్యక్షురాలు క్లాడియా షీన్‌బామ్‌లకు లేఖలు రాశారు. అనధికార వలసదారులను , ఫెంటానిల్ అనే మాదక ద్రవ్యాన్ని అరికట్టడంలో మెక్సికో విఫలమైందని ఆ లేఖలో పేర్కొన్నారు. నార్కో మాదక ద్రవ్యాల రవాణ కేంద్రంగా మారకుండా నార్త్ అమెరికాను కాపాడలేక పోతోందని ఆరోపించారు.


## కోట శ్రీనివాసరావు కన్నుమూత



**హైదరాబాద్:** ప్రముఖ సినీ నటుడు కోట శ్రీనివాసరావు కన్నుమూశారు. ఆదివారం తెల్లవారుజామున 4గంటలకు కోట తుదిశ్వాస విడిచారని కుటుంబ సభ్యులు వెల్లడించారు. గత కొన్ని రోజులుగా ఆయన అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. ఆయన మృతి పట్ల తెలుగు సినీ పరిశ్రమ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. పలువురు సినీ ప్రముఖు సంతాపం ప్రకటించారు. కృష్ణా జిల్లా కంకిపాడులో కోట శ్రీనివాసరావు 1942, జులై 10న జన్మించారు. 1978లో ప్రాణం ఖరీదు సినిమాతో సినీరంగ ప్రవేశం చేశారు. 750కి పైగా సినిమాల్లో నటించి ప్రేక్షకులను అలరించారు. 9 నంది అవార్డులు అందుకొని గొప్ప నటుడిగా పేరు ప్రఖ్యాతలు తెచ్చుకున్నారు. 2015లో కోటకు పద్మశ్రీ పురస్కారం దక్కింది. ఆహా నా పెళ్లంట సినిమాతో తిరుగులేని నటుడిగా కొనసాగారు. ప్రతిఘటన చిత్రంలో విలన్‌గా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. సినిమాల్లోకి రాకముందు స్టేట్ బ్యాంకులో పని చేశారు. 1999లో విజయవాడ ఈస్ట్ ఎమ్మెల్యేగా సేవలందించారు. నాలుగు దశాబ్దాల సినీ ప్రయాణంలో ఎన్నో విలక్షణ పాత్రలు పోషించి నటుడిగా మంచి పేరు తెచ్చుకున్నారు.

## న్యాయ వ్యవస్థలో ఎన్నో సవాళ్లు

**హైదరాబాద్ :** న్యాయవాద వృత్తి ఎన్నో సవాళ్లతో కూడుకున్నద ని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ అన్నారు. ప్రస్తుతం న్యాయవ్యవస్థలో ఎన్నో సవాళ్లు ఉన్నాయని, కొన్ని కేసుల విచారణ దశాబ్దాల పాటు సాగటం ఆందోళనకరమని పేర్కొన్నారు. నల్సార్ యూనివర్సిటీ 22వ స్నాతకోత్సవ కార్యక్రమానికి జస్టిస్ బీఆర్ గవాయ్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ పీఎస్ నరసింహ, హైకోర్టు సీజే జస్టిస్ సుజయ్‌పాల్ తదితరులు హాజరయ్యారు. నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా చాన్సెలర్, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి (తాత్కాలిక) జస్టిస్ సుజయ్ పాల్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జస్టిస్ గవాయ్ మాట్లాడుతూ న్యాయవాదు లు నిరంతరం తమను తాము నిరూపించుకోవాలని, కోర్టు తీర్పులకు సంబంధించి సమగ్ర అవగాహన కలిగి ఉండాలని సూచించారు.



ప్రస్తుతం న్యాయవాద విద్యలో ప్రవేశించేవారి సంఖ్య పెరుగుతోందని, ఏఐ, డేటా ప్రైవసీ విషయంలో అనుకూల, ప్రతికూల ప్రయోజనాలు ఉన్నాయని వివరించారు. సరైన మార్గదర్శకత్వం ఉంటేనే నైపుణ్యం సాధించగలమని, మెంటార్‌షిప్‌ను ఒక బాధ్యతగా భా వించాలని కోరారు. వృత్తిని, చేసే పనిని ప్రేమించాలని, అప్పుడే సరైన ఫలితాలు పొందగలుగుతామన్నారు. యువ న్యాయవాదులకు న్యాయ రంగ ప్రవేశిస్తున్న విద్యార్థులకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ పలు కీలక సూచనలు చేశారు. నేటి ప్రపంచంలో న్యాయవ్యవస్థ ముందున్న సవాళ్లను గుర్తు చేసిన ఆయన మన దేశం వివిధ లీగల్ ఛాలెంజెస్‌ను ఎదుర్కొంటోందని, ఇలాంటి సమయంలో, న్యాయవాదులు, న్యాయ సేవలో ఉన్న వారు 'ఎవరేం చెబుతున్నారు' అనే విషయాన్ని క్షుణ్ణంగా వినడం చాలా ముఖ్యమన్నారు. విదేశీ డిగ్రీల కోసం అప్పులు చేయవద్దని న్యాయ విద్యార్థులను, వారి కుటుంబాలను ఆయన హెచ్చరించారు. భారతదేశం నాణ్యమైన న్యాయ విద్యను అందిస్తుందని చెప్పారు. విదేశీ డిగ్రీలు ప్రతిభను పెంచుతాయనేది అపోహ అని, ఒకరి ప్రతిభ వారి పని ద్వారా నిరూపించుకోవాలని అన్నారు. విదేశీ డిగ్రీల కోసం కుటుంబాలపై అప్పుల భారం మోపవద్దని ఆయన సూచించారు. న్యాయ వృత్తిలో అంకితభావం , ప్రజాసేవ యొక్క ప్రాముఖ్యతను కూడా వివరించారు. న్యాయవ్యవస్థలో కృత్రిమ మేధస్సు (ఏఐ)ని ఉపయోగించుకోవాల్సిన

మిగతా 2లో

## ఉద్యోగాల కల్పనపైనే ప్రభుత్వం దృష్టి



**న్యూఢిల్లీ:** దేశవ్యాప్తంగా 16వ రోజ్‌గార్ మేళా ప్రారంభమయ్యింది. ప్రధాని నరేంద్ర మోడీ దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని సికింద్రాబాద్, గుంతకల్లు, గుంటూరుతో సహా జాతీయ స్థాయిలో 47 ప్రదేశాలలో వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా 16వ రోజ్‌గార్ మేళాను ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వంలో కొత్తగా చేరబోతున్న 51వేలకుపైగా ఉద్యోగులకు నియామక పత్రాలు అందజేశారు. కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి రోజ్‌గార్ మేళాలో భాగంగా సికిందరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖలకు కొత్తగా ఎంపికైన 114 మందికి నియామక పత్రాలను భోయిగూడలోని రైల్ కళారంగ్‌లో జరిగిన కార్యక్రమంలో ఇతర ప్రముఖుల సమక్షంలో అందజేశారు. దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ నీరజ్ అగర్వాల్‌బీ దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ పర్సనల్ ఆఫీసర్ సిద్ధార్థ్ కటి,సికింద్రాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ భరతేష్ కుమార్ జైన్, రైల్వేలు , ఇతర కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖలకు సంబంధించిన ఇతర ఉన్నతాధికారులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులుగా దేశానికి సేవ చేసే

మిగతా 2లో



## ఇరాన్‌లో బాలికపై హత్యాచారం.. దోషికి బహిరంగ మరణశిక్ష

**ఇరాన్ :** ఓ బాలికను హత్యాచారం చేసిన కేసులో దోషిగా తేలిన వ్యక్తికి ఇరాన్ అధికారులు బహిరంగంగా మరణశిక్ష విధించారు. ఈమేరకు స్థానిక మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. వాటి ప్రకారం .. బుకాన్‌కు చెందిన ఓ బాలికను అత్యాచారం చేసిన కేసులో ఓ వ్యక్తి దోషిగా తేలాడు. అతడికి బహిరంగంగా మరణశిక్ష విధించాలని భాధిత కుటుంబ సభ్యులు , ప్రజల నుంచి పెద్ద ఎత్తున అభ్యర్థనలు వచ్చాయి. మార్చిలో అతడికి మరణశిక్ష ఖరారు కాగా, సుప్రీం కోర్టు కూడా దాన్ని సమర్థించింది.

భావోద్వేగాలతో ముడిపడిన కేసు కాబట్టి కఠినశిక్షపై నిర్ణయం తీసుకున్నామని న్యాయమూర్తి పేర్కొన్నారు. బాధిత కుటుంబ సభ్యుల కోరిక మేరకు శిక్షను విధిస్తున్నట్టు చెబుతూ తాజాగా దాన్ని అమలు చేశారు. ఇరాన్‌లో బహిరంగంగా మరణశిక్షలు విధించడం సాధారణమే.


హత్య, అత్యాచారం వంటి తీవ్రత ఎక్కవ ఉన్న కేసుల్లో ఇలాంటి కఠినమైన శిక్షలను అమలు చేస్తారు. మానవహక్కుల సంఘాల ప్రకారం.. ప్రపంచంలో ఎక్కువ మరణశిక్షలు అమలు చేసే దేశాల్లో ఇరాన్ రెండోస్థానంలో ఉంది. మొదటి స్థానంలో చైనా ఉంది.

## మహంకాళీ బోనాలకు 2,500 మంది పోలీసులతో భారీ బందోబస్తు

**హైదరాబాద్:** ఉజ్జయిని మహంకాళీ బోనాలకు హైదరాబాద్ పోలీసులు భారీగా బందోబస్తును ఏర్పాటు చేశారు. బోనాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీసులు 2,500మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. సిటి పోలీస్, ఆర్మ్‌డ్ రిజర్వు, జిల్లాల నుంచి రప్పించిన పోలీసులను బోనాల విధులకు కేటాయించారు. బోనాల సందర్భంగా ట్రాఫిక్ ఇబ్బందులు కలుగకుండా పోలీసులు ఇప్పటికే ఆంక్షలపై ప్రకటన విడుదల చేశారు. బోనాల సందర్భంగా 13వ తేదీ నుంచి 15వ తేదీ వరకు సికింద్రాబాద్ పరిసరాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఉండేందుకు ట్రాఫిక్ డైవర్ట్ చేశారు. ఎక్కడికక్కడ ట్రాఫిక్ పోలీసులను విధులు నిర్వర్తించేలా ఇప్పటికే డ్యూటీలు వేశారు, వాహనాలను ఆగకుండా ఆలయానికి వచ్చే భక్తులు ట్రాఫిక్ ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకున్నారు. విఐపిలు మహంకాళీ ఆలయాన్ని సందర్శించనున్న నేపథ్యంలో పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. ప్రతి ఒక్కరిని దీని ద్వారానే ఆలయం లోపలికి పంపించాలని పోలీసు అధికారులు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు.

బందోబస్తులో ఉన్న సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. దేవాదాయ శాఖ, పోలీసు, ఇతర శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటున్నారు. బోనాల విధుల్లో ఉండే వారికి ఇప్పటికే పాస్‌లు జారీ చేసిన అధికారులు, విఐపిలు వచ్చే దారిలో ఎవరినీ అనుమతించవద్దని ఆదేశించారు. సామన్య భక్తులు కూడా క్యూ లైన్‌లో వచ్చేలా చూడాలని, అడ్డదారిలో ఆలయంలోకి

మిగతా 2లో



## నీళ్లు ఇయ్యకపోతే మేమే 'కటక'వేస్తాం



**సిద్దిపేట టౌన్:** తమ ప్రభుత్వం హయాంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన అద్భుతమైన కాళేశ్వరం ప్రా జెక్టు కూలిపోయిందని ఊరికే బద్నాం చేస్తున్నారని మాజీ మం త్రి, సిద్దిపేట ఎంఎల్ఎ తన్నీరు హరీశ్‌రావు మండిపడ్డారు. సిద్దిపేట క్యాంప్ కార్యాలయంలో 167 లబ్ధిదారులకు 38లక్షల 54వేల సిఎం సహాయ నిధి చెక్కులను ఆయన శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వర్షాలు పడతలేవు.. పత్తి చేనులు ఎండిపోయే పరిస్థితి వచ్చిందని ఆందోళన వ్యక్తం చేశారు. 'రైతులు ఏం చేశారు.. కాళేశ్వరం ఏం చేసిం ది..- కెసిఆర్‌పై, తనపై కోపం ఉంటే కేసులు వెయ్' అంటూ రేవంత్ సర్కార్‌కు సవాల్ విసిరారు. కాంగ్రెస్ ప్రభుత్వం

మిగతా 2లో


## జైలులో ఉన్న కవిత ఎప్పుడు ఉద్యమించారు ?:మహేష్ కుమార్ గౌడ్



**హైదరాబాద్:** మద్యం కుంభకోణంతో జైలులో ఉన్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత బిసి రిజర్వేషన్ల కోసం ఎప్పుడు ఉద్యమం చేశారని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. బిసి రిజర్వేషన్ల కోసం తాను ఉద్యమించినందునే రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ కోసం సిద్ధమైందని కవిత చెబుతూ తీన్మార్ డాన్సులు చేస్తున్నదని ఆయన ధ్వజమెత్తారు. మద్యం కుంభకోణంతో తెలంగాణ రాష్ట్రానికి చెడ్డ పేరు వచ్చిందని ఆయన శనివారం పార్టీ ఎంపీలు చామల కిరణ్‌కుమార్ రెడ్డి, మల్లు రవితో కలిసి విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ అన్నారు. బిసి రిజర్వేషన్ల విషయంలో

మిగతా 2లో

# శారీరక అవసరాలు మధ్య నలిగిపోతున్న
# ఆధునిక స్త్రీ కథ నాతి చరామి



స్త్రీ జీవితాలను, జీవన అనుభవాలను, అవసరాలను ప్రధాన అంశాలుగా తీసుకుని ఎన్నో సినిమాలు వచ్చాయి. కాని మన దేశంలో స్త్రీ శారీరిక అవసరాలను కండిషనింగ్ చేస్తున్న సమాజం గురించి సినిమా ద్వారా చర్చించడానికి ఆసక్తి చూపిన దర్శకులు చాలా కొద్దిమందే. కారణం, ఇది చాలా సున్నితమైన విషయం అవడం. ఈ విషయంపై స్త్రీ ఆలోచనలను నిజాయితీగా వ్యక్తీకరించేటప్పుడు ఏ మాత్రం చిన్న తప్పు జరిగినా ఆ పాత్ర ద్వారా స్త్రీ వ్యక్తిత్వమే మారిపోయి ఆమె కేవలం సెక్స్ మానియాక్‌గా ప్రేక్షకుల దృష్టిలో నిలిచిపోతుంది. కొన్ని సినిమాలు ఈ విషయాన్ని ప్రస్తావించినా, ఆ పాత్రలు ప్రేక్షకుల సానుభూతిని, అభిమానాన్ని సమాన స్థాయిలో సంపాదించలేకపోయాయి. సెక్స్ అనే విషయం పట్ల ముఖ్యంగా స్త్రీకి సంబంధించినప్పుడు అది ఒక అవసరంగా కాక బాధ్యతగా మాత్రమే అంగీకరించే సంస్కృతి మన సమాజంలో నాటుకుపోయింది. ఇదే సమాజం పురుషుని విషయంలో సెక్స్ ఒక అత్యవసరమైన విషయంగా అంగీకరిస్తుంది.

అందుకే భార్య చనిపోయిన భర్తకు వెంటనే మరో వివాహం చేసుకునే అవకాశం కల్పించింది. భార్య సంసార సుఖానికి పనికి రాకపోతే ఆ భర్తకు మరో వివాహం చేసుకునే వెసలుబాటుని ఈ సమాజం ఇచ్చింది. వేశ్యా వ్యవస్థను ఈ విషయంగానే సమాజం బతికించుకుంటూ వస్తుంది. పురుషుని జీవితంలో సెక్స్‌ను ఓ అతి పెద్ద అవసరంగా, సహజమైన ప్రక్రియగా భావించే సమాజం, అదే శారీరిక సుఖాన్ని స్త్రీ విషయానికి వస్తే ఓ భాద్యతగా, నైతికతకు చిహ్నంగా ఉంచి ఆమెపై ఎన్నో అంక్షలను విధించింది.నైతికత అనే విషయాన్ని కాసేపు ప్రక్కన పెట్టి స్త్రీ విషయంలో కూడా ఇదే ఉదార భావాన్ని చూపే పరిస్థితులు సమాజంలో లేకపోవడం వెనుక ఉన్న రాజకీయం గురించి మాట్లాడుకోవలసిన అవసరం ఇప్పటికన్నా ఉంది. ఈ సంభాషణను ప్రస్తావించకుండా జెండర్ సెన్సిటివిటి గురించి పూర్తిగా చర్చించలేం. ఇది నిజంగా చాలా సున్నితంగానూ లోతుగానూ చర్చించవలసిన విషయం. ఇది విచ్చలవడితనాన్ని ప్రోత్సహించే ఉద్దేశంతో చేయవలసిన చర్చ కాదు. స్త్రీ పరంగా ఎన్నో మానసిక సమస్యలు, రోగాలు, స్త్రీ స్వభావాలలోని మార్పుల గురించి అర్థం చేసుకుని కొన్ని సంస్కరణలు దిశగా సమాజాన్ని నడిపించడానికి జరపవలసిన చర్చ. అప్పటికీ అణచబడిన శారీరిక అవసరాలు స్త్రీ మెదళ్ళపై పని చేసే విధానం, వారిలో ఎన్ని మానసిక రుగ్మతలకు కారణమవుతుందో ఫ్రాయిడ్ లాంటి మానసిక విశ్లేషకులు చెప్పే ప్రయత్నం చేసారు. చలం లాంటి రచయితలు తెలుగులో ఈ విషయం పై పెద్ద చర్చలనే లేవనెత్తారు. అయినా ఇటువంటి విషయాలపై గంభీరమైన చర్చలు మన సమాజంలో ఎప్పుడూ జరగవు. స్త్రీ శారీరక అవసరాలు, కోరికల విషయానికి వస్తే చాలా అసహ్యంగానూ, చులకనగానూ స్త్రీలను ప్రస్తావించే పురుషులే అధికం. ముఖ్యం గా ఈ విషయంగా స్త్రీని ఉప యోగించుకునే పరిస్థితులే సమాజంలో ఎక్కువగా ఉన్నాయి. కాని స్త్రీ అవసరాల పట్ల ఓ పాజిటీవ్ దృక్పధంతో చర్చ జరపాలనే ఉద్దేశంతో చాలా బోల్డ్ గానూ సున్నితంగానూ ఎక్కడా స్త్రీ వ్యక్తిత్వాన్ని కించ పరచకుండా, ఆమెను చులకన చేయకుండా కన్నడ భాషలో వచ్చిన సినిమా "నాతిచరామి"2018 లో వచ్చిన ఈ సినిమాకు దర్శకత్వం వహించింది మన్సోరే. శృతి హరిరన్, సంచారి విజరు, శరణ్య, ముఖ్య పాత్రలు పోషించారు. ఈ సినిమాకు ఐదు జాతీయ పురస్కారాలు లభిం చాయి. గౌరీ అనే ఓ స్త్రీ భర్త ఆక్సిడేంట్ లో మరణిస్తాడు. ప్రేమించి వివాహం చేసుకున్న భర్త మరణం ఆమెను కృంగదీస్తుంది. ఆ భర్త జ్ఞాపకాలను ఆమె దూరం చేసుకోలేకపోతుంది. అతనికి సంబంధించిన ప్రతి చిన్న వస్తువును కూడా తన ఇంట్లో అదేస్థానంలో ఉంచి అతనున్నట్టుగానే జీవిస్తూ ఉంటుంది. ప్రతి రోజూ అతని కిష్టమైన పూలను అతని ఫోటో దగ్గర పెట్టడం ఏ సందర్భంలోనూ ఆమె మరచిపోదు. అతని స్థానంలో మరెవ్వరినీ దగ్గరకు రానివ్వలేకపోతుంది. పోయిన భర్తపై ఆమె చూపే ఈ శ్రద్ధ వల్ల ఆమె జీవితంలో ముందుకు సాగలేకపోతుందని శ్రేయోభిలాషులు ఆమె గురించి అనుకుంటూ ఉంటారు. గౌరి తల్లిదండ్రులు ఆమెకు మళ్ళీ వివాహం చేయాలనుకుం టారు. కాని ఆమెను వివాహం చేసుకోవాలనుకునే బంధువు ఆమె ఆర్థిక స్టేటస్‌ను, ఉద్యోగాన్ని కోరుకుంటున్నాడని, గౌరికి అర్థం అవుతుంది. అందుకే తాను వివాహం చేసుకోనని తల్లిదండ్రులతో చెబుతుంది. రెండో వివాహం విషయంలో స్త్రీ కుండే ఆప్షన్స్ ఎంత తక్కువో ఆమెకు తెలుసు. ఓ ఉన్నతమైన ఉద్యోగంలో ఉంటూ, అదే స్థాయి జీవితాన్ని, ఆలోచనలను పంచుకోగల వ్యక్తి స్త్రీకి రెండో భర్తగా రావడం సాధారణంగా చాలా మంది స్త్రీల జీవితాలలో జరగదు. వివాహం అనే బంధం కోసం తనకే మాత్రం సరిపోని వ్యక్తితో జీవించడానికి గౌరి సిద్దపడదు. ఇక ఆమె ఉద్యోగం చేసే చోట ఆమె ఒంటరితనాన్ని ఉపయోగిం చుకుని ఆమెకు శారీరికంగా దగ్గరవ్వాలని చూసే వ్యక్తులు చాలా మంది ఉంటారు. తననో శరీరంగా మాత్రమే చూడాలనుకునే ఆ మగవారికి ఎదురు తిరిగి వారిలోని ద్వంద్వ బుద్దిని బైటపెట్టి వారికి బుద్ది చెపుతుంది గౌరి.

కాని ఆమె శరీరం తోడు కోరుకుంటూ ఉంటుంది. శరీరం కోరే కోరికల కారణంగా చాలా అలజడికి ఆమె గురవుతూ ఉంటుంది. తల్లిదండ్రులు చూపే వారిని వారి స్వార్థాన్ని గ్రహిస్తూ పెండ్లి చేసుకుని జీవితంలోని ఆహ్వానించడానికి ఆమె సిద్ధంగా ఉండదు. అలా అని తన శరీరాన్ని ఆకలితో చూసే వ్యక్తులకు లొంగిపోవడానికి ఆమె ఇష్టపడదు. కాని ఆమె శరీరం ఓ తోడు కోసం కలవరిస్తూ ఉంటుంది. ఈ బాధ తప్పించుకోవడానికి ఆమె స్నేహితులు ఆమెకో డేటింగ్ యాప్ చూపించి, దాని ద్వారా తన బాధ తీర్చుకొమ్మని చెబుతారు. గౌరి ఓ వ్యక్తిని ఆన్‌లైన్‌లో ఈ యాప్ ద్వారా పరిచయం చేసుకుని అతన్ని ఇంటికి ఆహ్వానిస్తుంది కూడా. కాని అలా వచ్చిన అతను గౌరి జీవిస్తున్న విధానాన్ని గమనించి ఆమె భర్తను ఇంతగా తన స్మృతులలో ఉంచుకుని మరో వ్యక్తిని కోరుకోవడం వెనుక సెక్స్ కన్నా మించిన మరో అవసరం ఉందని, తాను ఆమెకు ఆ కాసేపు కూడా భర్తగా మారలేనని చెప్పి వెళ్ళిపోతాడు.శారీరిక కోరకలని నియంత్రించుకోలేని తన అశక్తత, భర్తను మరచిపోవడానికి ఇష్టపడని తన ప్రేమ వీటి మధ్య నలిగిపోతున్న గౌరి సైక్రియాటిస్టుని సంప్రదిస్తుంది. సమాజం నియంత్రించలేని అవసరాల మధ్య మనిషి నిత్యం పోరాడుతూనే ఉంటాడని అతనితో జరిపిన సంభాషణతో ఆమె అర్థం చేసుకుంటుంది. తన అవసరాలు, సమాజం విధించే నైతిక సూత్రాల మధ్య సంయమనం కుదుర్చుకోవడం కోసం మనిషి చేసే కృషి ఎంత ఒత్తిడికి గురి చేస్తుదో అర్థం అయిన తరువాత తాను ఈ ఒత్తిడిని, నీతికి కట్టుబడి ఉంటూ, తన స్వాతంత్ర్యం, ఆత్మవిశ్వాసం కోల్పోకుండా ఎలా జయించాలో ఆమెకు అర్థం కాదు.ఇదే సమయంలో ఆమెకు సురష్ అనే ఓ ఇంజనీర్‌తో పరిచయమవుతుంది. ఇతను వివాహితుడు. జీవితంలో పైకి రావాలని కలలుకనే ఓ సగటు మానవుడు. విధి లేని పరిస్థితులలో ఓ పల్లెటూరి పిల్లను వివాహం చేసుకున్నానని నిత్యం కుమిలిపోతూ సమాజంలో ఆర్థికంగా, సామాజికంగా ఓ మెట్టు ఎదగాలని నిరంతరం అర్థం కాని కోపంతో రగిలిపోతూ ఉంటాడు. సురేష్ భార్య, భర్త దగ్గర ప్రేమ దొరకక, భర్త తనను కనీసం మనిషిగా గుర్తించకపోవడంతో తీవ్రమైన ఒంటరితనంలో జీవిస్తూ ఉంటుంది. భార్య మనసు అర్థం చేసుకోలేని సురేష్ ఆమెలోని నిరాశను గుర్తించక, తన జీవితంలోని చీకటికి ఆమే కారణం అని ఆమెపై కోపాన్ని చూపుతూ ఉంటాడు. తన అవసరాలు తీర్చుకోవడానికి ఆమెను ఓ వస్తువులా ఉపయోగించుకుంటూ ఉంటాడు.కాని పరస్త్రీ పొందు కోసం జంతువులా సురేష్ ఆశపడక పోవడం గౌరిని ఆకర్షిస్తుంది. అతనిలోని ఆ మంచితనాన్ని ఆమె ఇష్టపడుతుంది. భార్య దగ్గర అతను ప్రదర్శించే కఠినత్వం బైట అతను చూపకపోవడం కారణంగా గౌరి సురేష్‌లో మరో మనిషిని చూస్తుంది. అతన్ని ఇష్టపడుతుంది. తన శారీరక కోరిక తీర్చమని నిసిగ్గుగా అడుగుతుంది. ఓ స్త్రీ దగ్గర నుంచి ఈ ప్రతిపాదన రావడంతో దిమ్మతిరిగుతాడు సురేష్. ఇలాంటి కోరికను మనసులో పెట్టుకుని స్నేహం ముసుగు వేసుకుని జీవించే మనుషులను అంగీకరించినట్లు తనను సురేష్ అంగీకరించలేక పోవడం వెనుక అతని హిపోక్రసిని గౌరి ఎత్తి చూపుతుంది. గౌరి ప్రస్తావన విని సురేష్ ఆమెకు దూరం అవుతాడు. కాని ఇద్దరికీ ఒకరి పట్ల మరొకరికి ఓ ఇష్టం, గౌరవం ఉంటాయి. గౌరితో పరిచయం అతనిలో ఎప్పుడో చనిపోయిన సున్నితత్వాన్ని, ప్రేమను బైటకు తీసుకువస్తే సురేష్ తో పరిచయం గౌరిలో తాను తన జీవితంలో గతం నుండి బైట పడాలనే అవసరాన్ని గుర్తించేలా చేస్తుంది. ఓ రాత్రి ఇద్దరూ కలిసి గడిపుతారు.గౌరితో ఓ రాత్రి గడిపడానికి ఆమె ఇంటికి వెళ్ళిన సురేష్, తన భార్యకీ గౌరికి ఉన్న ఒకే రకమైన ఇష్టాలను గుర్తిస్తాడు. గౌరి తన ఇంటిని అలంకరించుకునే తీరులోనే తన భార్య కూడా ఉండే ప్రయత్నం చేస్తుందని, కాని తాను చూపే నిర్లక్ష్యం చేసే అవమానాల వల్ల ఆమె అన్నిటిని వదులుకుని ఓ బండరాయిలా జీవిస్తుందని అతనికి అర్థమవుతుంది. గౌరి భర్తను ప్రేమించినట్లే తన భార్య కూడా తనను ప్రేమిస్తుందని, ఆమెను అవమానించి తాను ఆమెను ప్రెమరాహిత్యంలోకి నెట్టి పడేస్తున్నానని అతనికి అర్థం అవుతుంది. ఆ అనుభవం తరువాత అతను తిరిగి తన భార్యను చేరుకుంటాడు. తన కన్నీళ్ళతో ఆమె క్షమను సంపాదిస్తాడు. గౌరి తాను భర్త జ్ఞాపకాలను మదిలో దాచుకుని జీవితంలో ముందుకు సాగాలని నిర్ణయించుకుంటుంది. భర్త జ్ఞాపకాలు గతం అని, తన వర్తమానాన్ని, భవిష్యత్తును తాను నిర్మించు కోవడానికి కృషి చేయాలని అర్థం చేసుకుని ఆ రకంగా జీవించడానికి సిద్ధపడుతుంది. గతించిన భర్తను ఓ జ్ఞాపకంగా మాత్రమే మిగుల్చుకోవడానికి సురేష్‌తో ఆమె పొందిన అనుభవం ఆమెని సిద్ధపరుస్తుంది. గౌరి, సురేష్‌ల కలయిక వారికి వారి వారి జీవితాలలో ముందుకు సాగడానికి సహాయపడుతుంది. ఈ సంబంధాన్ని వారు కొనసాగిస్తారని దర్శకులు చెప్పరు. కాని ఒక చోట ఇరుక్కుపోయిన వారి జీవితాలు ముందుకు సాగడానికి ఈ అనుభవం వారిని సిద్ధపరిచింది అన్న దిశగా సినిమాను ఆయన ముగించారు. ఈ సినిమా ద్వారా దర్శకులు చర్చకు తీసుకువచ్చిన విషయాలను, ఏ మాత్రం ప్రెజిడీస్ లేకుండా గమనించవలసిన అవసరం ప్రేక్షకులది. స్త్రీకి శారీరిక అవసరాలు ఉంటాయి. అవి ఆమెను కలవర పెడుతూ ఉంటాయి. వాటిపై నియంత్రణ పురుషున్ని బాధించినట్లే స్త్రీని బాధిస్తూ ఉంటుంది అన్నది ప్రధానంగా పరిగణలోకి తీసుకోవలసిన విషయం.

వివాహేతర సంబంధాలు గురించి చర్చించేటప్పుడు కొంత సున్నితంగా ఆలొచించ వలసిన అవసరం ఉంటుందనే విషయాన్ని అంగీకరించవలసిన అవసరం కూడా కనిపిస్తుంది. ముఖ్యంగా శారీరిక అవసరాల దిశగా నైతికత పేరుతో సమాజం స్త్రీ పైనే ఎంతో భారాన్ని ఉంచడం వెనుక రాజకీయాన్ని అర్థం చేసుకునే క్రమంలో ఈ సినిమాను చూడాలి. భర్త మరణించిన స్త్రీ మరో పురుషునితో సంబంధం పెట్టుకోవలసిందేనా, స్త్రీ తన కోరికల కోసం పక్క దారులు తొక్కవలసిం దేనా, ఏం మరో వివాహం చేసుకోవచ్చుగా లాంటి ప్రశ్నలను వేసే ముందు వితంతువుని భార్యగా స్వీకరించే క్రమంలో ఆమెని సెకెండ్ హాండ్గా మాత్రమే చూస్తూ ఆ వివాహం ద్వారా తాము ఇచ్చేదానికన్నా పొందే లాభాన్ని లెక్కలు వేసుకుంటూ ఆమెను వివాహం చేసుకోవాలనుకునే పురుషుల నైజాన్ని ప్రశ్నించవలసిన అవసరం కూడా ఈ సినిమా కల్పిస్తుంది. ఓ పురుషునితో జీవించిన స్త్రీని, ఓ స్త్రీతో సంబంధం ఉండిన పురుషుడిని ఒకే దృష్టితో చూడలేని సమాజం కల్పించే ఒత్తిడి కారణంగా ఎక్కువగా స్త్రీ నష్టపోతుందనే సత్యాన్ని కూడా ఈ సినిమా ప్రస్తావిస్తుంది.

ఈ సినిమా లో గౌరి ఎన్నుకున్న మార్గం అందరి స్త్రీలకు నిస్సందేహంగా వర్తించదు. వర్తించకూడదు కూడా. కాని ఆమె ఎన్నుకున్న మార్గం వెనుక సమాజంలో స్త్రీ అవసరాలను తక్కువ దృష్టితో చూసే పురుషాధిక్య భావజాలం ఉంది. నైతికత అనే విషయం కారణంగా తీవ్రమైన ఒత్తిడిని అనుభవించవలసిన స్త్రీల జీవన సత్యం ఉంది. "నాతిచరామి" ఈ విషయాలన్నిటినీ చర్చించే అవసరాన్ని కల్పించిన సినిమా.

# నీళ్లు ఇయ్యకపోతే మేమే 'కటక'వేస్తాం

అధికారంలోకి వచ్చినప్పటి నుండి సిద్దిపేటకు అన్యాయం చేస్తోందని మండిపడ్డారు. మహారాష్ట్రలో వర్షాలు పడుతుంటే ఇవాళ గోదావరి నదిలో ఎనిమిది లక్షల క్యూసెక్కుల నీళ్లు పోతున్నా కూడా రేవంత్ రెడ్డి మోటార్లు ఆన్ చేయకుండా రాజకీయాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోటర్లు ఆన్ చేస్తే వారం రోజుల్లో రంగనాయక సాగర్ నిండిపోతుందని, అలానే అన్ని రిజర్వాయర్లు నింపుకోవచ్చాన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయిందని ఊరికే బద్నాం చేస్తున్నారని,- మేడిగడ్డ బ్రిడ్జి పైన లారీలు, మోటార్లు నడుస్తున్నాయని, ఒకవేళ మేడిగడ్డ మొత్తానికే కూలితే మోటార్లు, లారీలు ఎందుకు నడుస్తున్నాయని ప్రశ్నించారు. రంగనాయక సాగర్ కాళేశ్వరం కాదా? మల్లన్న సాగర్ కాళేశ్వరం కాదా? కొండపోచమ్మ సాగర్ కాళేశ్వరం కాదా? ఇవేమీ చూడకుండా కాళేశ్వరం కూలిపోయిందని గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. అబద్ధాలు మాట్లాడటం తప్ప సిఎం రేవంత్ రెడ్డికి ఏమీ తెలియదని ఎద్దేవా చేశారు. మైక్ కట్ చేయకుండా ఎంతసేపైనా మాట్లాడుదామని అసెంబ్లీ పెట్టే దమ్ముందా అని ప్రశ్నించారు. కృష్ణా నదిలోకి నీళ్లొచ్చి 36 రోజులైనా ఎందుకు కల్వకుర్తి మోటార్లు స్టార్ట్ చెయ్యలేదని, మోటార్లు ఆన్ చేస్తారా.. తాము చేయాలా అని ప్రశ్నిస్తే కల్వకుర్తికి మోటార్లు ఆన్ చేసారని గుర్తు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేస్తే కెసిఆర్‌కి పేరు వస్తుందని ఓర్వలేక, ఆ బాధ తట్టుకోలేక రైతులకు నీళ్లు ఆపారని ఆరోపించారు. 'కళ్ళ ముందు నీరు పోతున్నా కూడా రైతులకు నీళ్లు ఇస్తలేరని, మీరు ఇస్తారా.. మేమే రైతులతో కలిసి కటక వేయాలా ' అని అన్నారు. కెసిఆర్ నాట్లకు నాట్లకు మధ్య రైతుబంధు ఇస్తే రేవంత్ ఓట్లకు ఓట్లకు మధ్య ఇస్తున్నారని అన్నారు. రైతులు కొత్తగా కొనుక్కున్న భూమి రైతుబంధు పడతలేదు అంటున్నారని, రేవంత్ రెడ్డి అందరికీ ఇచ్చామని అబద్ధపు ప్రచారం చేస్తున్నారని అన్నారు. కెసిఆర్ ట్రాక్టర్లు కొనిచ్చిండని, రేవంత్‌కు అందులో డీజిల్ కొట్టడానికి పైసలు లేవని ఎద్దేవా చేశారు. కెసిఆర్ ఉండంగా కెసిఆర్ కిట్ వస్తుండేదని ఇప్పుడు అది కూడా బంద్ అయిందన్నారు. సర్కారు దవాఖానాలలో మళ్ళీ రాకుండా చేసే పరిస్థితులున్నాయన్నారు. ప్రజలన్నీ గమనిస్తున్నారని అన్నారు. రేవంత్‌కి మాటలెక్కువున్నాయి తప్ప చేతలు తక్కువ ఉన్నాయని అన్నారు. సిద్దిపేట పిల్లల కోసం తీసుకొచ్చిన వెటర్నరీ, డిగ్రీ కాలేజీని రేవంత్ రెడ్డి కొడంగల్ కి తీసుకుపోయారని అన్నారు. సిద్దిపేటకు అన్నీ బంద్ పెట్టిన కాంగ్రెస్ సర్కారును సిద్దిపేటలోనే బంద్ పెట్టాలన్నారు. మళ్లీ మన సిద్దిపేటకు పూర్వ వైభవం రావాలంటే మళ్ళీ ప్రతిష్ట పెరగాలంటే కెసిఆర్ రావాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కడవెరుగు రాజనర్సు, మారడి రవీందర్ రెడ్డి, పాల సాయిరాం, గుండు భూపేష్, లక్కర్స్ ప్రభాకర్ వర్మ, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయ వ్యవస్థలో ఎన్నో సవాళ్లు

సమయం ఆసన్నమైందని, దీనిని సరిగ్గా ఉపయోగించుకుంటే తీర్పులను వేగంగా అందించడంలో సహాయపడుతుందని సీజేఐ తెలిపారు. మనం ఏ పని చేస్తున్నా, అది ఎంత మనసు పెట్టి చేస్తున్నాం అనేది ముఖ్యమని, న్యాయ రంగంలో విశ్వాసం, నిబద్ధత, ప్రజల సేవకే ముఖ్య ప్రాధాన్యత ఇవ్వాలని యువ న్యాయవాదులకు సందేశమిచ్చారు. నల్సార్ యూనివర్సిటీ తన స్థాయిని నిరూపించుకుంటూ న్యాయవిద్యా రంగంలో దేశానికి ప్రతిభావంతులైన న్యాయవాదులను అందించడంలో ముందుండుతుందని చీఫ్ జస్టిస్ సుజయ్ పాల్ పేర్కొన్నారు.సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ విద్యార్థులను ఉద్దేశించి దిశానిర్దేశం చేయగా ఈ స్నాతకోత్సవంలో హైకోర్టు న్యాయమూర్తులు, పలువురు మాజీ న్యాయమూర్తులు, న్యాయ కోవిధులు, యూనివర్సిటీ వైస్ చాన్సెలర్ శ్రీకృష్ణ దేవ రావుతో పాటు న్యాయవాదులు హాజరయ్యారు. ఈ స్నాతకోత్సవంలో వివిధ రంగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు న్యాయమూర్తులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గోల్డ్ మెడల్స్ బహూకరించారు. జస్టిస్ సుజయ్ పాల్ డాక్టరేట్ సాధించిన వారితో పాటు ఎల్ఎల్ఎం, ఎంబీఏ, బీఏ ఎల్ఎల్ బీ (హానర్స్) పీజీ డిప్లమా పొందిన విద్యార్థినీ విద్యార్థులకు పట్టాలు అందజేశారు. చట్ట సంబంధమైన వివిధ అంశాలపై నిపుణులు రాసిన పలు పుస్తకాలను ఈ వేదికగా ఆవిష్కరించారు. ఈ స్నాతకోత్సవం సందర్భంగా డిగ్రీలు అందుకున్న విద్యార్థులు, వారి కుటుంబాల్లో ఉత్సాహం కనిపించింది. ముఖ్య అతిథుల ప్రసంగాలు యువతలో ఆశాభావాన్ని పెంపొందించాయి.

## ఉద్యోగాల కల్పనపైనే ప్రభుత్వం దృష్టి

ఈ కొత్త ప్రయాణాన్ని ప్రారంభించిన నూతన ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు. రోజ్‌గార్ మేళా కేవలం ఒక రోజు కార్యక్రమం కాదని ఇది నిరంతర ప్రక్రియ అని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఇప్పటివరకు రోజ్‌గార్ మేళాల ద్వారా సుమారు 10.50 లక్షల ఉద్యోగాలు కల్పించామని ఆయన పేర్కొన్నారు. నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రపంచంలోనే 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారతదేశం అవతరించిందని ఆయన పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం, దేశ అభివృద్ధి కోసం ప్రారంభించిన నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, విశ్వకర్మ యోజన, ఆయుష్మాన్ భారత్ పథకం, ముద్ర యోజన వంటి వివిధ పథకాల గురించి వివరించారు. ప్రపంచంలోనే లోకోమోటివ్ ఉత్పత్తిలో నంబర్ 1గా ఉండటంతో సహా వివిధ విభాగాలలో భారతదేశం అగ్రస్థానంలో ఉందని అన్నారు. కొత్తగా నియమితులైన వారు నిబద్ధతతో పనిచేయాలని, ప్రజలకు, దేశానికి సేవ చేయడంపై దృష్టి పెట్టాలని సూచించారు. వారికి మంచి విద్యను అందించడానికి కష్టపడి పనిచేసిన వారి తల్లిదండ్రులను జాగ్రత్తగా చూసుకోవాలని ఆయన వారిని ప్రోత్సహించారు. సేవా దృక్పథంతో ఉండండి, మీ తల్లిదండ్రులను గౌరవించండి అని ఆయన సూచించారు. అంతకు ముందు దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ నీరజ్ అగ్ర మాట్లాడుతూ యువతరానికి ఉపాధి కల్పన కోసం భారత ప్రభుత్వం చేపట్టిన గొప్ప చొరవ ఈ 'రోజ్‌గార్ మేళా' 16వ విడతను నిర్వహిస్తున్నామని అన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని దక్షిణ మధ్య రైల్వే అధికార పరిధిలో, రైల్వేలతో సహా కేంద్ర ప్రభుత్వంలోని వివిధ విభాగాలు, ప్రభుత్వ రంగ సంస్థలు మొదలైన వాటిలో ఈ రోజు 200 మంది నియామక పత్రాలను అందుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు.

## మహంకాళీ బోనాలకు 2,500 మంది పోలీసులతో భారీ బందోబస్తు

వచ్చే వారిపై నిఘా పెట్టాలని, నిరంతరం సిసి కెమెరాల ఫుటేజ్‌ను పరిశీలించాలని ఆదేశించారు. అమ్మవారి దర్శనం సమయంలో ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని క్యూ లైన్లలో తొక్కిల లాట జరగకుండా చూడాలని కోరారు. క్యూలైన్ల వద్ద విధులు నిర్వర్తించే పోలీసులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సివి ఆనంద్ ఇప్పటికే సికింద్రాబాద్‌లోని మహంకాళీ ఆలయాన్ని సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. టాస్క్‌ఫోర్స్, షీటీమ్స్, సిటీ ఆర్మ్‌డ్ రిజర్వు, జిల్లాల నుంచి వచ్చిన పోలీసులతో భద్రతా ఏర్పాట్లు చేశారు.

## జైలులో ఉన్న కవిత ఎప్పుడు ఉద్యమించారు ?:మహేష్ కుమార్ గౌడ్

తమ పార్టీ మాట తప్పదు, మడమ తిప్పదు అని ఆయన తెలిపారు.బిసిల అభ్యున్నతి కోసం తమ ప్రభుత్వం ఇంత చక్కటి కార్యక్రమాన్ని చేపడితే బిఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు కనీసం హర్షం వ్యక్తం చేయలేదని ఆయన అన్నారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు బిసిల రిజర్వేషన్లు 33 నుంచి 27 శాతానికి తగ్గాయని ఆయన విమర్శించారు. బిసిల పట్ల బిఆర్ఎస్‌కు ఎందుకు అంత అక్కసు అని ఆయన ప్రశ్నించారు. కడుపు నిండా విషం నింపుకున్న బిఆర్ఎస్ నాయకులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని, దీనిని బిసిలు గమనిస్తూనే ఉన్నారని అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నామని ఆయన తెలిపారు.

**దెయ్యాలు ఏమయ్యాయి..?**

బిఆర్ఎస్‌లో దెయ్యాలు ఉన్నాయని కవిత లోగడ చేసిన ఆరోపణను మహేష్ కుమార్ గౌడ్ ప్రస్తావిస్తూ ఇప్పుడు ఆ దెయ్యాలు ఏమయ్యాయి? అని ప్రశ్నించారు. అధికారంలోకి వస్తే బిసిని సిఎం చేస్తామన్న బిజెపి కనీసం అధ్యక్షున్ని అయినా నియమించలేదని ఆయన విమర్శించారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం కాంగ్రెస్ పార్టీ మార్క్ అని ఆయన తెలిపారు. తాను వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్నప్పుడు కామారెడ్డిలో బిసి డిక్లరేషన్ ప్రకటించానని, ఇప్పుడు పిసిసి అధ్యక్షునిగా ఉన్నప్పుడు బిసి రిజర్వేషన్ల ఆర్డినెన్స్‌కు ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకోవడం సంతోషంగా ఉందని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.

## మల్లె పువ్వుల టీ గురించి తెలుసా..? దీన్ని తాగితే ఎన్నో అద్భుతమైన లాభాలు..!



మల్లె పువ్వులను సాధారణంగా మహిళలు తమ జుట్టులో ధరిస్తుంటారు. అలాగే శుభ కార్యాల్లో, దైవ పూజ కోసం కూడా వినియోగిస్తారు. మల్లె పువ్వుల్లో చాలా రకాలు ఉంటాయి. అయితే బొండు మల్లె పువ్వులతో చేసిన టీ పొడి మనకు మార్కెట్‌లో లభిస్తుంది. దీన్ని మనం హెర్బల్ టీగా సేవించవచ్చు. ఈ క్రమంలోనే మల్లె పువ్వుల టీ తయారు చేసి తాగితే అనేక లాభాలు ఉంటాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. పలు వ్యాధులకు ఈ టీ ఔషధంగా పనిచేస్తుందని, అలాగే అనేక పోషకాలను కూడా అందిస్తుందని అంటున్నారు. మల్లె పువ్వుల టీలో పాలిఫినాల్స్ అధికంగా ఉంటాయి. ఎల్-థియానైన్ అనే సమ్మేళనం కూడా అధికంగా ఉంటుంది. అందువల్ల ఇవి మనకు ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. మల్లె పువ్వుల టీని రోజుకు ఒకటి లేదా రెండు కప్పుల మోతాదులో తాగితే అనేక లాభాలను పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు.

**గుండె ఆరోగ్యానికి..** మల్లె పువ్వుల టీలో ఉండే పాలిఫినాల్స్ శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్ల మాదిరిగా పనిచేస్తాయి. ఇవి మన శరీరంలోని ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలించడంలో సహాయ పడతాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. వృద్ధాప్యం రాకుండా అరికట్టవచ్చు. ముఖంపై ఉండే ముడతలు పోతాయి.

చర్మం కాంతివంతంగా మారి యవ్వనంగా కనిపిస్తారు. అలాగే గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. మల్లె పువ్వుల టీని సేవిస్తుంటే శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. దీని వల్ల రక్త నాళాలు ఆరోగ్యంగా ఉంటాయి. బీపీ తగ్గుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. గుండె పోటు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

**మానసిక ప్రశాంతతకు..** మల్లె పువ్వుల టీలో కెఫీన్, కాటెకిన్స్ అనే సమ్మేళనాలు అధికంగా ఉంటాయి. అందువల్ల ఈ టీని రోజూ రెండు కప్పులు తాగితే మెటబాలిజం పెరుగుతుంది. క్యాలరీలు ఖర్చవుతాయి. కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. బరువు తగ్గాలనే ప్రణాళికలో ఉన్నవారు మల్లెపువ్వుల టీని సేవిస్తుంటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. ఈ టీని సేవించడం వల్ల మనకు ఎల్-థియానైన్ అనే సమ్మేళనం లభిస్తుంది. ఇది మానసిక ప్రశాంతతను అందిస్తుంది. ఒత్తిడి, ఆందోళన, డిప్రెషన్‌ను తగ్గిస్తుంది. దీంతో మైండ్ రిలాక్స్ అవుతుంది. రాత్రి పూట నిద్ర చక్కగా పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు.

**జీర్ణ వ్యవస్థకు..** మల్లె పువ్వుల టీలో సహజసిద్ధమైన యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉంటాయి. అందువల్ల జీర్ణ వ్యవస్థలో ఉండే చెడు బ్యాక్టీరియా పోయి మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. దీని వల్ల అజీర్తి, కడుపు ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. మల్లె పువ్వుల టీలో ఉండే కాటెకిన్స్ నోటిని ఆరోగ్యంగా ఉంచుతాయి. నోట్లో ఉండే బ్యాక్టీరియా నశిస్తుంది. దీంతో నోటి దుర్వాసన తగ్గుతుంది. దంతాలు, చిగుళ్లు దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి. ఈ టీని సేవించడం వల్ల క్యాన్సర్ వచ్చే అవకాశాలు గణనీయంగా తగ్గుతాయని సైంటిస్టుల పరిశోధనల్లో తేలింది. ఈ టీని రోజూ సేవిస్తుంటే క్యాన్సర్ కణాలు నాశనం అవుతాయి. దీంతో క్యాన్సర్ నుంచి రక్షణ పొందవచ్చు. ఇలా మల్లె పువ్వుల టీతో అనేక లాభాలను పొందవచ్చు.

# డ్రగ్స్ సంస్కృతిని ఉక్కుపాదంతో అణచివేయాలి









## రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

సత్యమేవ జయతే వికారాబాద్ ప్రతినిధిడగ్స్ సంస్కృతిని సహించకుండా ఉక్కు పాదంతో అణిచివేయాలనిరాష్ట్ర ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపునిచ్చారు. శనివారం వికారాబాద్ పట్టణ కేంద్రంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ను శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, శాసనసభ్యులు కాలే యాదయ్య, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ లతో కలిసి మంత్రి జూపల్లి రామకృష్ణారావు ప్రారంభోత్సవం గావించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయితో పాటు ఇతర మాదకద్రవ్యాలను సరఫరా చేస్తున్న వారిని గుర్తించి కేసుల నమోదుతో కఠినంగా శిక్షించాల్సిన అవసరం ఉందన్నారు. మాదక ద్రవ్యాలు ఎక్కడి నుండి సరఫరా అవుతుందనే విషయాన్ని పోలీస్, ఎక్సైజ్ శాఖ అధికారులు నిర్లక్ష్య వైఖరిని విడనాడి ఉమ్మడిగా కార్యాచరణ బద్ధంగా నిఘా పెట్టాలని మంత్రి సూచించారు. అవసరం అనుకుంటే ఇతర రాష్ట్రాల సహకారం కూడా తీసుకోవాలని మంత్రి సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా నిధులను కేటాయించి చెరువు కట్టల మీద, గుట్టల పైన, కాలువల పక్కన ఈత, తాటి, ఖజురా వంటి చెట్లను పెంచేందుకు ప్రోత్సహించాలని మంత్రి తెలిపారు. ప్రతి గ్రామంలో మీసం 5 ఎకరాల్లో చెట్లను నాటేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. హైదరాబాదుకు అతి సమీపంలో ఉన్న ఈ ప్రాంతం నుండి నీరా, కల్లును ఎగుమతి చేసే విధంగా ఎదగాలని మంత్రి తెలిపారు. కల్లు సేవించి మరణించిన సంఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందని మంత్రి తెలిపారు. కల్తీ కల్లు మూలంగా కూలి నాలి చేసుకుని పొట్ట నింపుకుంటున్న పేదలు బలి కాకూడదని మంత్రి తెలిపారు. కల్తీ కల్లు విక్రయానికి పాల్పడుతున్న వారిపై కఠినంగా వ్యవహరించాలని మంత్రి తెలిపారు. శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ,గౌడ్ అన్నల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ భూముల్లో ఈత,తాటి వనాలను పెంచేందుకు ప్రభుత్వం యోచిస్తున్నట్లు ఆయన తెలిపారు.

శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ,ప్రజలకు హాని కలిగించే సంఘటనపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అద్దె భవనాల్లో కార్యాలయాలు నిర్వహించకుండా ఉండేదుగాను ఎక్సైజ్ శాఖకు అది నూతన పోతున్న భవనాలను నిర్మించుకోవడం శుభ సూచికమని ఆయన అన్నారు. కల్తీ కల్లు, మాదకద్రవ్యాల నివారణకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన సూచించారు. చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ,సమాజ నాశనానికి డ్రగ్స్ ఎంతో కీడును కలిగిస్తున్నాయన్నారు. పల్లెల్లో కూడా డ్రగ్స్ వ్యాపిస్తున్నాయని వాటిని అరికట్టేందుకు అధికారులు ప్రత్యేక నిఘా ఉంచాలని ఆయన తెలిపారు. అదేవిధంగా రిసార్ట్ లపై ప్రత్యేక దృష్టి సారించి డ్రగ్స్ నివారణకు అధికారుల కృషి చేయాలి అన్నారు. ముందుగా కార్యాలయ ఆవరణలో మంత్రి, సభాపతి, అధికారులతో కలిసి ఈత మొక్కలను నాటి నీరు పోశారు. ఈ కార్యక్రమంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ దశరథ్, సూపరింటెండెంట్ విజయ భాస్కర్, అదనపు కలెక్టర్ ఎం సుధీర్, డిసిసిబి డైరెక్టర్ కిషన్ నాయక్, ఆర్డీవో వాసు చంద్ర, తాసిల్దార్ లక్ష్మీనారాయణ, ఎక్సైజ్ శాఖ సర్కిల్, సబ్ ఇన్స్పెక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# వర్షాకాలంలో అంతే సంగతి.. ఆదివాసీలు వాగు దాటాలంటే ప్రాణాలకు తెగించాల్సిందే

సత్యమేవ జయతే – ఆదిలాబాద్

ఆదిలాబాద్ : వర్షాకాలం వస్తే చాలు వంతెనలేని ఆదివాసుల గ్రామాలు బాహ్య ప్రపంచానికి దూరంగా ఉండవలసిన పరిస్థితి నెలకొంటుంది. స్వతంత్రం వచ్చి 76 ఏళ్లు గడుస్తున్న గిరిజన గ్రామాలకు కనీస రోడ్లు , వంతెనను లేక అవస్థలు పడుతున్న పట్టించుకునే నాథులే కరువయ్యారు. గ్రామాలకు రోడ్లు వంతెనలు నిర్మించాలని అధికారులకు ప్రజాప్రతినిధులకు విన్నవించిన పట్టించుకున్న పాపాన పోలేదని స్థానికులు వాపోతున్నారు.

ఎన్ని ప్రభుత్వాలు మారుతున్న తమ గ్రామాల సమస్యలు తీర్చడం లేదంటూ మొరపెట్టుకుంటున్నారు, వర్షాలు కురిసేటప్పుడు బాహ్య ప్రపంచానికి దూరంగా ఉండవలసి వస్తుందన్నారు. ఓట్ల కోసం అది చేస్తాం.. ఇది చేస్తాం అని చెప్పేవాళ్లు గెలిచాక తమ గ్రామాల వైపు కన్నెత్తి చూడడం లేదని వాపోతున్నారు. గతంలో కూడా వంతెనలు నిర్మించాలని అధికారులు ప్రతిపాదనలు పంపించిన కాగితాలకి పరిమితమవుతున్నాయి.

అత్యవసర పరిస్థితులలో తమ గ్రామాలకు కనీసం అంబులెన్స్ రాని పరిస్థితి ఏర్పడింది. గ్రామాలకు వైద్య సేవలు అందించాలన్న వైద్యాధికారులు వాగులు దాటవలసి వస్తుందని, తాము ఇతర గ్రామాలకు వెళ్లాలన్న వరద నీరు తగ్గేవరకు నిరీక్షించాల్సిన దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఆదిలాబాద్ జిల్లా నానూరు మండలంలోని బారిక్ రావు గూడ,చిత్తగూడ,దనుగూడ, గాదిగూడ మండలంలోని మారుగూడ, కునికసా, పూనా గూడ,కుండి తో పాటు పలు గ్రామాలకు వంతెన, రోడ్లు లేక ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామాలకు రోడ్లు, వంతెనలు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.వర్షాకాలంలో అంతే సంగతి.. ఆదివాసీలు వాగు దాటాలంటే ప్రాణాలకు తెగించాల్సిందే

సత్యమేవ జయతే – ఆదిలాబాద్

ఆదిలాబాద్ : వర్షాకాలం వస్తే చాలు వంతెనలేని ఆదివాసుల గ్రామాలు బాహ్య ప్రపంచానికి దూరంగా ఉండవలసిన పరిస్థితి



నెలకొంటుంది. స్వతంత్రం వచ్చి 76 ఏళ్లు గడుస్తున్న గిరిజన గ్రామాలకు కనీస రోడ్లు , వంతెనను లేక అవస్థలు పడుతున్న పట్టించుకునే నాథులే కరువయ్యారు. గ్రామాలకు రోడ్లు వంతెనలు నిర్మించాలని అధికారులకు ప్రజాప్రతినిధులకు విన్నవించిన పట్టించుకున్న పాపాన పోలేదని స్థానికులు వాపోతున్నారు.
ఎన్ని ప్రభుత్వాలు మారుతున్న తమ గ్రామాల సమస్యలు తీర్చడం లేదంటూ మొరపెట్టుకుంటున్నారు, వర్షాలు కురిసేటప్పుడు బాహ్య ప్రపంచానికి దూరంగా ఉండవలసి వస్తుందన్నారు. ఓట్ల కోసం అది చేస్తాం.. ఇది చేస్తాం అని చెప్పేవాళ్లు గెలిచాక తమ గ్రామాల వైపు కన్నెత్తి చూడడం లేదని వాపోతున్నారు. గతంలో కూడా వంతెనలు నిర్మించాలని అధికారులు ప్రతిపాదనలు పంపించిన కాగితాలకి పరిమితమవుతున్నాయి.
అత్యవసర పరిస్థితులలో తమ గ్రామాలకు కనీసం అంబులెన్స్ రాని పరిస్థితి ఏర్పడింది. గ్రామాలకు వైద్య సేవలు అందించాలన్న వైద్యాధికారులు వాగులు దాటవలసి వస్తుందని, తాము ఇతర గ్రామాలకు వెళ్లాలన్న వరద నీరు తగ్గేవరకు నిరీక్షించాల్సిన దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
ఆదిలాబాద్ జిల్లా నానూరు మండలంలోని బారిక్ రావు గూడ,చిత్తగూడ,దనుగూడ, గాదిగూడ మండలంలోని మారుగూడ, కునికసా, పూనా గూడ,కుండి తో పాటు పలు గ్రామాలకు వంతెన, రోడ్లు లేక ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామాలకు రోడ్లు, వంతెనలు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# స్మశాన వాటికకు స్థలం కేటాయించాలని గ్రామస్థుల రాస్తారోకో

సత్యమేవ జయతే – ఆదిలాబాద్

ఆదిలాబాద్ : స్మశాన వాటికకు స్థలం కేటాయించాలని డిమాండ్ చేస్తూ బాకోట్ గ్రామస్థులు రోడ్డెక్కారు. నిర్మల్ జిల్లా కుభీర్ మండలంలోని బాకోట్ గ్రామంలో స్మశాన వాటిక లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. ఎంతో కాలంగా నడుస్తూ వస్తున్న సౌనా గ్రామ సమీపంలోని స్మశాన వాటికలోనే బాకోట్ గ్రామస్థులు అంత్యక్రియలు నిర్వహించేవారు.

సౌనా గ్రామాన్ని గత ప్రభుత్వం గ్రామపంచాయతీ చేసింది. దీంతో సౌనా గ్రామస్థులు బాకోట్ గ్రామంలో మృతి చెందిన వారి శవాలను తమ స్మశాన వాటికలోకి తేవద్దని అడ్డుకుంటున్నారు. వ్యవసాయ భూములు కలిగిన వారు తమ తమ భూముల్లో అంత్యక్రియలు నిర్వహిస్తుండగా భూములు లేని నిరుపేద కుటుంబాలకు చెందిన వారు ఎవరైనా మృతిచెందితే వారి అంత్యక్రియలు జరిపేందుకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి.

సమస్య పరిష్కరించాలని బాకోట్ గ్రామస్థులు శనివారం కుభీర్–భైంసా ప్రధాన రహదారిపై రెండు గంటల పాటు ఆందోళన నిర్వహించారు. ఇరువైపునా వాహనాలు నిలిచిపోవడంతో కుభీర్ పోలీసులు అక్కడికి చేరుకొని ఆందోళనకారులను సముదాయించారు. ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు సమస్యను తీవ్రంగా పరిగణించి బాకోట్ల స్మశాన వాటికకు స్థలం కేటాయించాలని డిమాండ్ చేస్తున్నారు.



# ఆదిలాబాద్ జిల్లాలో యూనివర్సిటీ ఏర్పాటు కల నెరవేరేదెప్పుడో ?



ఆదిలాబాద్ జిల్లా జూలై 12 (సత్యమేవ జయతే న్యూస్):- దేశంలో ఉన్నత విద్యాసంస్థల స్థాపనకు అనువైన ప్రాంతాల అధ్యయనానికి యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) నియమించిన ప్రొఫెసర్ల కమిటీ ఆదిలాబాద్ ప్రాంతంలో ఉన్నత విద్య సంస్థల ఏర్పాటుకు అనువైన అవకాశాలు పూర్తి స్థాయిలో ఉన్నట్లు ప్రకటించిన కూడా దశాబ్దాలుగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో విశ్వవిద్యాలయం ఏర్పాటు కాకపోవడం పాలకుల చిత్తశుద్ధికి అద్దంపడుతుంది. తెలంగాణ రాష్ట్రంలోని పాత పది జిల్లాల్లో యూనివర్సిటీ లేని ఏకైక జిల్లాగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నిలిచింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సహజసిద్ధ ప్రకృతి వనరులకు, అడవులకు, భిన్న సంస్కృతి సంప్రదాయాలకు ప్రసిద్ధి. సింగరేణి బొగ్గు గనులు, సున్నపురాయి, కాగితపు పరిశ్రమ, మాంగనీస్ గనులు విస్తరించాయి. పెన్ గంగా, గోదావరి, ప్రాణహిత, పెద్దవాగు నదులున్నాయి. మూడు కాలాల్లో నమోదయ్యే భిన్నమైన వాతావరణ స్థితిగతులు పరిశోధనలకు నెలవు. దేశంలోనే అత్యంత ప్రాముఖ్యత కల్గిన చదువుల తల్లి సరస్వతి దేవి కొలువైన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో విశ్వవిద్యాలయం లేకపోవడంతో ఈ ప్రాంత వాసులు ఉన్నత చదువుల కోసం అష్టకష్టాల నడుమ ఉమ్మడి జిల్లాను దాటి వేరే జిల్లాలకు వెళ్తున్నారు. మరికొంత మంది ఆర్థికభారం, దూరభారం వల్ల మధ్యలోనే చదువులకు స్వస్తి పలుకుతున్నారు. ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల లో అంబేద్కర్ విశ్వవిద్యాలయం అధ్యయన కేంద్రాలు, దూర విద్యాకేంద్రాల ద్వారా పీజీ కోర్సులు అందుబాటులో ఉన్నాయే తప్పితే పూర్తిస్థాయి పీజీ కోర్సుల కళాశాలలు లేకపోవడం ఉన్నత చదువుకు ప్రతికూలంగా మారింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తే ఈ ప్రాంత వాసులకు ఉన్నత చదువులకే కాకుండా ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి.

**చేజారిన గిరిజన వర్సిటీ**

అత్యంత వెనుకబడిన జిల్లాగా పేరున్న ఉమ్మడి జిల్లాల్లో అటవీ విస్తీర్ణం ఎక్కువగా ఉండడం, సుమారు మూడు లక్షల యాభై వేలకు పైగా గిరిజనులు ఉండడం, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా భౌగోళికంగా మహారాష్ట్ర, ఛత్తీషుగఢ్ లతో సరిహద్దును పంచుకోవడం, జిల్లా గుండా జాతీయరహదారి 44 తో పాటు ఇతర రహదారులు వెళ్లడం, దక్షిణ మధ్య రైల్వే లైన్ జిల్లా నుండి వెళ్లడం, యూనివర్సిటీ ఏర్పాటుకు కావాల్సిన భూములు ఉన్నప్పటికీ గిరిజన విశ్వవిద్యాలయం జిల్లాలో ఏర్పాటు చేయించడంలో ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులు వైఫల్యం చెందారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. 2008 లో కేంద్రంలో అధికారంలో ఉన్న యూపీఏ ప్రభుత్వం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో గిరిజన యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. అదే సంవత్సరం నవంబర్ 17 న జీవో 797 ను విడుదల చేసింది. అప్పట్లో రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజన యూనివర్సిటీ ఏర్పాటుకు 2011 ఆగస్టు 27 న జీవో 783 ని జారీ చేసింది. దీంతో జిల్లా, ఐటీడీఏ అధికార యంత్రాంగం ఉట్నూర్ లో యూనివర్సిటీ ఏర్పాటుకు కావాల్సిన భూమిని గుర్తించింది. ఆతర్వాత జరిగిన పరిణామాల వల్ల ఆదిలాబాద్ జిల్లాలో ఏర్పాటు కావాల్సిన యూనివర్సిటీ రాజకీయ పలుకుబడిని ఉపయోగించి ములుగు జిల్లాకు తరలించుకుపోయారు. ఉట్నూర్ లో ఏర్పాటు కావాల్సిన గిరిజన విశ్వవిద్యాలయంను ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యం కారణంగానే ములుగు జిల్లాకు తరలిపోయిందని గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు కోసం ఉద్యమాలు చేసినా ఈ ప్రాంత ఆదివాసీ, గిరిజన సంఘాల నేతలు, విద్యార్థి సంఘాల నేతలు, విద్యావేత్తలు, మేధావులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**పీజీ కాలేజీ మూసివేత, ఊసేలేని ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీ ఏర్పాటు**

శ్యామ్ పిట్రోడా నేతృత్వంలోని నాలెడ్జ్ కమిషన్ సిఫార్సుల మేరకు ప్రతి జిల్లాలో విశ్వవిద్యాలయలు ఏర్పాటు చేయాలని గతంలో కేంద్రం నిర్ణయించింది. ఇందులో భాగంగానే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని నిర్మల్ పట్టణాన్ని ఎంపిక చేశారు. దీనికి కారణం అప్పటికే కాకతీయ యూనివర్సిటీ కి అనుబంధంగా పీజీ కళాశాల భవనం ఉండటం, సుమారు 25 ఎకరాల విస్తీర్ణం కలిగి ఉన్న ఈ భవనంలో వసతులు, సౌకర్యాలకు కొదవలేకపోవడం సమీపంలో మరింత ప్రభుత్వ స్థలం ఉండటం వలన యూనివర్సిటీ ని ఏర్పాటు చేయవచ్చని భావించి మొదటి విడతగా 55 కోట్లు నిధులను కేటాయించారు. అప్పటి ప్రభుత్వ సిఫార్సుతో శ్రీ. జ్ఞాన సరస్వతి అమ్మవారి పేరుతో సరస్వతి విశ్వవిద్యాలయం అని పేరును సైతం ప్రకటించారు. కానీ ఆ సమయంలో రాష్ట్ర విభజన జరగడంతో యూనివర్సిటీ ఏర్పాటు ప్రతిపాదన అర్ధాంతరంగా నిలిచిపోయింది. సుమారు రెండు దశాబ్దాల పాటు నిర్మల్ కేంద్రంగా నడిచిన కాకతీయ యూనివర్సిటీ అనుబంధ ప్రభుత్వ పీజీ కాలేజీ సైతం ప్రస్తుతం మూతపడింది. దీంతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఉన్న ఒకే ఒక పీజీ సెంటర్ కూడా మూతపడింది.

**అటకెక్కిన ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీ ఏర్పాటు జీవో**

**హైదరాబాద్ జేఎన్**

టీయూ కు అనుబంధంగా ఆదిలాబాద్ జిల్లాలో ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుకు గత ప్రభుత్వం జీవో నంబర్ 67 ను విడుదల చేసింది. కళాశాల ఏర్పాటు అవుతుందన్న తరుణంలో స్థల సేకరణ జరగక అది మరుగున పడింది. అ తర్వాత శాసనసభ, పార్లమెంట్ ఎన్నికలు రావడంతో కళాశాల ఏర్పాటు ప్రతిపాదన మరుగునపడిపోయింది.

**యూనివర్సిటీ ఏర్పాటు డిమాండ్ కు పెరుగుతున్న మద్దతు**

నిర్మల్ కు చెందిన విద్యావేత్త, సామాజిక కార్యకర్త నంగే శ్రీనివాస్ శ్రీ జ్ఞాన సరస్వతీ విశ్వవిద్యాలయ సాధన సమితిని ఏర్పాటు చేసి గత కొన్నేళ్లుగా సరస్వతీ విశ్వవిద్యాలయం పేరుతో యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలో ఆయన ఇప్పటికే పలుమార్లు ఉన్నత అధికారులను, కేంద్ర, రాష్ట్ర ప్రజా ప్రతినిధులను కలిసి యూనివర్సిటీ ఏర్పాటు ఆవశ్యకతను వివరించారు. ఇటీవలే ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఓ ప్రముఖ పత్రిక ఆధ్వర్యంలో యూనివర్సిటీ ఏర్పాటు ఆవశ్యకత పై విద్యార్థులు, విద్యావేత్తలు, మేధావులు, విద్యార్థి సంఘాల నేతలు, రాజకీయ పార్టీల నేతలతో చర్చా వేదిక ను నిర్వహించింది. ఈ చర్చా వేదికలో పాల్గొన్న ప్రతి ఒక్కరు ముక్తకంఠంతో యూనివర్సిటీ ఏర్పాటు కావాల్సిందే అని తెలిపారు. చర్చా వేదిక అనంతరం విద్యావేత్త, సామాజిక కార్యకర్త బద్దం పురుషోత్తం రెడ్డి సారథ్యంలో యూనివర్సిటీ సాధన జేఏసీ ని ఏర్పాటు చేసింది. వీరు త్వరలోనే తమ భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తామని పేర్కొన్నారు.

## పేద ప్రజలకు భరోసా సీఎం రిలీఫ్ ఫండ్

## టి పి సి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజి రెడ్డి



సత్యమేవ జయతే/హత్నూర: ప్రభుత్వం ఇస్తున్న సీఎం రిలీఫ్ ఫండ్ తో పేద ప్రజలకు భరోసా లభిస్తుందని టీపిసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి అన్నారు. నర్సాపూర్ క్యాంప్ కార్యాలయంలో హత్నూర మండలం బోర్పట్ల గ్రామానికి చెందిన కాసాల విట్టల్ కవిత దంపతుల కూతురు ఆస్పత్రిలో అయినా సీఎం రిలీఫ్ ఫండ్ కింద దరఖాస్తు పెట్టుకోగా మంజూరైన 60 వేల రూపాయల చెక్కును రాజిరెడ్డి శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేద ప్రజల కోసం కృషి చేస్తుందని సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా భరోసా ఇస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కర్రే కృష్ణ, కాంగ్రెస్ నాయకులు హకీమ్,నర్సింహారెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు సాయి, సంగారెడ్డి, ప్రభు లింగం, కమలాకర్, తదితరులు పాల్గొన్నారు.

సత్యమేవ జయతే



# దేశానికి దిశా నిర్దేశం చేయనున్న తెలంగాణ

**బీసీలకు 42 శాతం రాజకీయ రిజర్వేషన్లు చారిత్రాత్మక నిర్ణయం**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రి వర్గానికి ప్రత్యేక ధన్యవాదాలు**

**బోథ్ నియోజకవర్గ కేంద్రంలో ఘనంగా సంబరాలు**



ఆదిలాబాద్ జిల్లా జూలై 12 (సత్యమేవ జయతే న్యూస్):-

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి మండలి బీసీలకు 42% విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో రిజర్వేషన్లు కల్పించడానికి ఆర్డినెన్స్ తీసుకువస్తామని తీసుకున్న నిర్ణయానిన్ని హర్షిస్తూ బోథ్ నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో టపాసులు కాల్చి, మిఠాయిలు తినిపించుకొని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్, ఎన్నికల హామీ ప్రకారం దేశ పార్లమెంట్లో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గారి ఆలోచన మేరకు జనాభా ధమాషా ప్రకారం ఎవరు ఎంత శాతం ఉంటే వారికి అంత శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న ఉద్దేశాన్ని ఆర్డినెన్స్ రూపంలో తీసుకురావడంచారిత్రాత్మక నిర్ణయం అని, ఇది దేశని రాజకీయాలకు దిశా నిర్దేశం చేస్తుందని వారు పేర్కొన్నారు బిజెపి బిఆర్ఎస్ నేతలు తమ పార్టీలలో కూడా బీసీలకు రిజర్వేషన్లు ప్రకటించాలని, చట్టసభల్లో బీసీ స్థానాలు పెంచే విధంగా దోహదపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోద్దు గంగారెడ్డి, బోథ్ బ్లాక్ ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, మాజీ ఎంపిటిసిలు చట్ల ఉమేష్, షేక్ రజియా బేగం నాజర్ అహ్మద్, యల్ల ఇంద్రారెడ్డి, సుద్ధుల అరుణ్ రెడ్డి, చెట్లపల్లి అనిల్, కసిరే పోతన్న, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మహమ్మద్ అబ్రాహార, షేక్ షాకీర్, దయాకర్, భోజన్న, రాజశేఖర్, హసిబ్, మహమ్మద్ అబుద్, రహీముద్దీన్ ,సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ బత్తుల రమేష్, తదితరులు పాల్గొన్నారు

# బీసీలకు కాంగ్రెస్ ఘరానా మోసం.. ఓట్లు దండుకోవడానికే బీసీ రిజర్వేషన్ల నాటకం.. రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్



సత్యమేవ జయతే – గోదావరిఖనిగోదావరిఖని : రాష్ట్రంలో బీసీల మనోభావాలు దెబ్బతీసే విధంగా కాంగ్రెస్ సర్కారు వ్యవహరిస్తుందని రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు కోరు కంటి చందర్ మండిపడ్డారు. గోదావరిఖని ప్రెస్ క్లబ్లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడం కోసం ఆర్డినెన్స్ ను తీసుకువస్తున్నట్టు ప్రకటించిన కాంగ్రెస్ సర్కారు వ్యవహార శైలిపై పలు అను మానాలు కలుగుతున్నాయని, ఇందులో ద్రోహంతో కూడిన కుట్ర కనిపిస్తున్నదని%ొ% వచ్చే ఎన్నికల్లో బీసీల ఓట్లు కొల్లగొ ట్టేందుకే ఈ రిజర్వేషన్లు ఇస్తామని హామీ ఇచ్చారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల ఓట్లను దండుకోవడానికే కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ పై ఆర్డినెన్స్ నాటకం మొదలు పెట్టిందని ఆయన అన్నారు.

అసెంబ్లీ ఎన్నికల సమయంలో కామారెడ్డి సభలో బీసీ డిక్లరేషన్ అమలు చేస్తామని వెల్లడించి, 20 నెలలు కాలయాపన చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రప్రభుత్వానికి, రాష్ట్రపతి ఆమోదానికి పంపడం జరిగిందని, ఇప్పుడు కొత్తగా ఆర్డినెన్స్ పేరుతో మరో మోసానికి తెరలేపిందని ఆరోపించారు. గతంలో మహారాష్ట్ర, బీహార్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో ఆర్డినెన్స్ ద్వారా రిజర్వేషన్ పెంచాలని, చూస్తే కోర్టులు కొట్టివేసిన విషయం ప్రభుత్వానికి తెలియదా%ొ%? అని ప్రశ్నించారు.

తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్, జాతీయస్థాయిలో ప్రతిపక్ష హెూ దాలో ఉన్న అయినప్పటికీ బీసీ బిల్లు విషయంలో కేంద్రంపై ఒత్తిడి తీసు కురాలేదని విమర్శించారు. అన్నీ తెలిసి కూడా బీసీలకు ద్రోహంచేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలను ఖండిస్తున్నామన్నారు. 42శాతం రిజర్వేషన్లు ఇవ్వకపోతే కాంగ్రెస్ సర్కారు ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. బీసీ రిజర్వేషన్ల విష యంలో ఈ సర్కార్ ఘరానా మోసానికి పాల్పడుతుందని, అసెంబ్లీలో పెట్టిన బీసీ బిల్లులను గవర్నర్ ద్వారా ఢిల్లీకి పంపారని, ప్రస్తుతం అది కేంద్రం వద్ద ఉన్నదని, ఈ నేపథ్యంలో ఇప్పుడు దానిని కాదని, ఆర్డినెన్స్ తీసుకురావడమేమిటని ప్రశ్నించారు. గతంలో మహారాష్ట్ర, తమిళనాడు, బీహార్ రాష్ట్రాల్లో కూడా ఇలాగే జీవో జారీ చేస్తే అవి కోర్టుల్లో నిలబడలేదని గుర్తు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూస్తున్న కాంగ్రెస్ పార్టీకి బీసీ లు స్థానిక సంస్థల ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు నడిపెల్లి మురళీధర్ రావు,బొడ్డు రవీందర్,నారాయణదాసు మారుతి, కల్వచర్ల కృష్ణవేణి, బాదే అంజలి, గాద%శీ% విజయ, పిల్లి రమేష్ జిట్టవేన ప్రశాంత్, గుంపుల లక్ష్మీ,నూతి తిరుపతి, బుర్ర వెంకటేష్, కొడి రామకృష్ణ సత్యప్రసాద్, నీరటి శ్రీనివాస్, తోకల రమేష్, సట్టు శ్రీనివాస్ కుమార్ నాయక్, ముక్కెర మొగిలి గుర్రం పద్మ గౌడ్, సారయ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అవినీతికి కేరాఫ్ రామగుండం బల్దియా అక్రమాలపై మాజీ కార్పొరేటర్ సుమలత ఆవేదన




సత్యమేవ జయతే – రామగుండం రామగుండం : రామగుండం నగర పాలక సంస్థ అవినీతికి కేరాఫ్ అడ్రస్ గా మారిదంటూ 25వ డివిజన్ మాజీ కార్పొరేటర్ నగునూరి సుమలత రాజు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు శనివారం 'నమస్తే తెలంగాణ'లో 'మాయం వెనుక మర్మమేమిటో..' శీర్షికన ప్రచురితమైన ప్రత్యేక కథనాన్ని ఉటంకిస్తూ కార్పొరేషన్లోని అన్ని విభాగాల్లో అవినీతి పేరుకుపోయిందంటూ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. పలువురు నెటిజన్లు సైతం ఆ పోస్టులకు లైక్ లు కొడుతూ సమర్థించడం చర్చనీయాంశమైంది. అందులో ప్రధానంగా పెట్రోలు, డీజిల్ నెలకు సుమారు రూ.6 లక్షలపై చిలుకు అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపించారు.

పారిశుధ్య విభాగంలో చీపుర్లు, బ్లీచింగ్, వాహనాల మరమ్మతులు, వాటి నిర్వహణ, కార్మికులకు కొబ్బరినూనె, బెల్లం, చెప్పులు, బట్టలు విషయంలో అవినీతి జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ఇంజనీరింగ్ విభాగంకు సంబంధించి రోడ్లు, డ్రైనేజీల పనుల్లో కాంట్రాక్టర్లతో కుమ్మక్కై నాణ్యతను పరిశీలించకుండానే క్వాలిటీ కంట్రోల్ సర్టిఫికెట్ ఆధారంగా బిల్లులు చెల్లింపులో కమిషన్లు చేతులు మారుతున్నట్లు ఆరోపించారు. ప్రభుత్వ పథకాల ప్రచారంలో సైతం ఖర్చులకు సంబంధించి అధిక లెక్కలు చూపిస్తూ దండుకుంటున్నట్లు తెలిపారు.ట్రేడ్ లైసెన్సు రూపంలో అకస్మాత్తుగా హెూటళ్ల తనిఖీల్లో కూడా అమ్యామ్యాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఏలాంటి డాక్యుమెంట్లు లేకుండా ఇంటి నంబర్లు ఇస్తున్నారనీ, అన్నిటికి మించి కార్పొరేషన్లో ఏదైనా అభివృద్ధి పనులకు టెండర్ పిలిస్తే ముందుగా వాట్సాప్ గ్రూపులో పలానా కాంట్రాక్టర్ మాత్రమే ఆ పనులు తీసుకోవాలనీ, మిగతా ఎవరు కూడా టెండర్లు దాఖలు చేయవద్దంటూ హెచ్చరిస్తూ ప్రభుత్వంకు వచ్చే పర్సంటేజీలను కాంట్రాక్టర్లు అధికారులు కలిసి అవినీతికి పాల్పడుతున్నట్లు ఆరోపించారు. కార్పొరేషన్ పరిధిలోని చికెన్ వ్యర్థాలు అధికారుల సహకారంతోనే అక్రమార్కులు చేపల చెరువులకు తరలిస్తున్నట్లు తెలిపారు. ఇలా చెప్పుకుంటూ పోతే ప్రతీ విభాగంలోనూ అవినీతి మరకలు ఉన్నాయనీ, త్వరలోనే హైదరాబాద్లో విజిలెన్స్ ఉన్నతాధికారులను కలిసి ఫిర్యాదు చేస్తున్నట్లు పోస్టులు పెట్టడం చర్చకు దారి తీసింది.

# సామాన్యుల ఇళ్లు కూల్చడమే మీ లక్ష్యమా..?



సత్యమేవ్ జయతే – గోదావరిఖని గోదావరిఖని : రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో కొద్ది రోజులుగా సామాన్యుల ఇళ్లు కూల్చడం, ఆస్తులకు నష్టం కలిగించడమే అభివృద్ధి అందామా..? అని ఎన్ఐపీ జాతీయ ఉపాధ్యక్షుడు వేముల అశోక్ ప్రశ్నించారు. స్థానిక మార్కండేయ కాలనీలో శనివారం జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. అభివృద్ధి పేరుతో ఆస్తుల విధ్వంసం వల్ల సామాన్య ప్రజలు ఎంత నరకయాతన అనుభవిస్తున్నారో అని కూడా ఆలోచించడం లేదన్నారు.తమ రెక్కల కష్టంతో ఇళ్లు కట్టుకున్న వారిని రోడ్ల వెడల్పు పేరుతో అర్ధాంతరంగా అధికారులను పురమాయించి కనీసం నోటీసులు, గడువు ఇవ్వకుండా నిర్ధాక్షిణ్యంగా కూల్చడంతో యజమానుల మానసిక ఆవేదన చెందుతున్నారన్నారు. కార్పొరేట్ శక్తులకు మాత్రమే లాభం చేకూర్చేలా చేస్తున్నారని ఆరోపించారు. దుకాణాలు, ఇళ్లు కూల్చడం వల్ల వ్యాపారులు రోడ్డున పడుతున్నారని పేర్కొన్నారు. ఆర్థిక స్వాతంత్ర్యం కోల్పోయి పిల్లల చదువులు, పెళ్లిళ్లు చేయలేని పరిస్థితి కలిగిస్తున్నారని వాపోయారు.

నగరంను అభివృద్ధి చేయాలంటే చుట్టూ పరిసర ప్రాంతాలను వినియోగంలోకి తీసుకవచ్చి చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటు చేయడం వల్ల జనాభా కూడా పెరుగుతుందని పేర్కొన్నారు. తద్వారా నగరం కూడా విస్తరిస్తుందన్నారు. అంతేగానీ ఉన్న చోటే ఆస్తులను ధ్వంసం చేసి మాల్స్ నిర్మిస్తామని చెప్పడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఇప్పటివరకూ జరిగిన కూల్చివేతలో ఒక్కరైనా కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు కోల్పోయారా అని ప్రజలు ఆలోచించాలన్నారు.

# సర్వే తండాకు ఆర్టీసీ బస్సు సర్వీసు ప్రారంభం



సత్యమేవ జయతే – ఎల్లందు ఎల్లందు : ఎల్లందు నుండి బోయితండా గ్రామ పంచాయతీ సర్వేతండా వరకు ఆర్టీసీ బస్సు సర్వీసును ఎమ్మెల్యే కోరం కనకయ్య శనివారం ప్రారంభించారు. ప్రయాణికులతో కలిసి ఇల్లెందు నుండి సర్వే తండా వరకు ఎమ్మెల్యే ప్రయాణించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మారుమూల ప్రాంత ప్రజల కోరిక తీరినందుకు సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లెందు మార్కెట్ చైర్మన్ బానోత్ రాంబాబు, ఆర్టీసి అధికారులు, మండల మాజీ ఎంపీపీ, చీమల నాగరత్నం జానీ, మండల రాము, మండలాధ్యక్షుడు పులి సైదులు,
డీసీసీబీ డైరెక్టర్ జనగం కొటేశ్వర్‌రావు, టౌన్ నాయకులు మడుగు సాంబమూర్తి, బోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్‌రావు, జాఫర్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అరెం కిరణ్, నాయకులు కిన్నెర నర్సయ్య, కృష్ణ ప్రసాద్, చెన్నూరి కృష్ణ, చెన్నూరి శ్రీను, తాటి భిక్షం, దండుగుల శివ, బండి ఆనంద్, బానోత్ శారద, పాయం స్వాతి, కల్తీ పద్మ, మంకిడి కృష్ణ, సంపత్, పొడుగు సంపత్, బానోత్ భానుచందర్, బానోత్ రమేశ్, బానోత్ జగదీశ్, గంగావత్ పిక్లా, గంగావత్ పట్టి పాల్గొన్నారు.

**బీసీలకు 42% రిజర్వేషన్ల అమలుపై హర్షం వ్యక్తం చేసిన వికారాబాద్ చాపల శ్రీనివాస్ ముదిరాజ్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు..**

**తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మక నిర్ణయం**

**రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం**

**బీసీ రిజర్వేషన్ల అమలుకు రాష్ట్ర కేబినెట్ ఆమోదం హర్షణీయం**




సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మకంగా 42 శాతం బీసీ రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికల వైపు అడుగుపెట్టడం ఒక విప్లవాత్మక నిర్ణయం అని వికారాబాద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ సీనియర్ చాపల శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు.

జరిగిన క్యాబినెట్ సమావేశంలో బీసీ రిజర్వేషన్ల అమలు స్థానిక సంస్థలకు రిజర్వేషన్లు ఖరారు చేయాలన్న హైకోర్టు తీర్పు నేపథ్యంలో ఆ అంశంపై ముఖ్యమంత్రి గారి అధ్యక్షతన డా. బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో జరిగిన మంత్రిమండలి సమావేశంలో చర్చించి బీసీలకు 42% శాతం రిజర్వేషన్లు కల్పించాలని తీర్మానించినది. విద్యా, ఉద్యోగం, రాజకీయ రంగాల్లో బీసీలకు 42% శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ గత మార్చి నెలలో జరిగిన సమావేశాల్లో బిల్లులకు శాసనసభ ఆమోదించి గవర్నర్ ద్వారా రాష్ట్రపతికి నివేదించిన విషయం తెలిసిందే 2018 చట్టాన్ని సవరించి బీసీలకు న్యాయం చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేయడం ఆనందించదగ్గ విషయమని ఆయన అన్నారు

కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ అగ్రనేత శ్రీ రాహుల్ గాంధీ గారు భారత్ జోడో యాత్రలో చేసిన "జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు పెంచాలి" అన్న డిమాండ్‌ను దేశంలో తొలిసారిగా తెలంగాణ రాష్ట్రంలోనే అమలు చేస్తున్నందుకు గర్వంగా ఉందన్నారు. బిసి డిక్లరేషన్ సభలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తానని ఇచ్చిన మాట ప్రకారంగా మాట నిలబెట్టుకునేందుకు ఈ చారిత్రాత్మక నిర్ణయాన్ని అమలు పరచేందుకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారికి, అలాగే మంత్రివర్గ వర్గ సభ్యులందరికీ మరియు మా స్థానిక గౌరవ ఎమ్మెల్యే స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గారికి పేరు పేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు చాపల శ్రీనివాస్ ముదిరాజ్ తెలంగాణ సమాజం, ముఖ్యంగా బీసీ సామాజిక వర్గం, సామజిక న్యాయం కోసం పోరాడుతున్న కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని పిలుపునిచ్చారు..

# సీఎం రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేసిన రాష్ట్ర బీసీ నాయకులు జర్నలిస్టు తెల్ల హరికృష్ణ



సత్యమేవ జయతే, జూలై 12, కుత్బుల్లాపూర్ ప్రతినిధి:స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర మంత్రిమండలి తీర్మానించడంపై హర్షం వ్యక్తం చేస్తూ తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకులు జర్నలిస్టు తెల్ల హరికృష్ణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘాల జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య నేతృత్వంలో వివిధ సంఘాల బీసీ నాయకులు కలిసి చేసిన పోరాట ఫలితమే అని కోనియాడుతూ సంబంధిత చట్ట సవరణకు ఆర్డినెన్స్ జారీ చేసి బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న నిర్ణయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి తెల్ల హరికృష్ణ ధన్యవాదాలు తెలియజేశారు.

# మాజీ ఎంపీపీ వేముల వెంకటరాజ్యం కుటుంబాన్ని చాడ పరామర్శ



సత్యమేవ జయతే – కరీంనగర్ కరీంనగర్ : సీపీఐ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీపీ వేముల వెంకట్రాజం ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా ఇందుర్తిలోని ఆయన నివాసంలో కుటుంబ సభ్యులను సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మర్రి వెంకటస్వామి, జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్‌గౌడ్ శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీకి బలమైన కేంద్రం ఇందుర్తి గ్రామమని, గ్రామంలో బలహీన వర్గాల కుటుంబంలో జన్మించిన వెంకట్రాజం మొదటి నుంచి సీపీఐలో పనిచేశాడన్నారు.

ఎంత ఎదిగినా ఒదిగి ఉంటూ అందరి మన్ననలు పొందారని అన్నారు. ఇందుర్తి గ్రామంలో ముస్కు రాజిరెడ్డి, కూన ముత్యాలు, గునుకుల జనార్దన్ లాంటి నాయకులు పార్టీ కోసం ఎంతో త్యాగం చేశారని, వారి త్యాగాల స్ఫూర్తితో వెంకట్రాజం కుటుంబ పోషణకు వ్యాపారం చేసుకుంటూ సీపీఐ బలోపేతం కోసం తన శక్తి వంచన లేకుండా కృషి చేశారని పేర్కొన్నారు. ఇందుర్తి గ్రామంలో ఉప సర్పంచ్, సర్పంచ్, ఎంపీటీసీ, ఎంపీపీగా ప్రజలకు సేవలందించాడని కొనియాడారు. వెంకట్రాజం లాంటి గొప్ప నాయకుడిని కోల్పోవడం సీపీఐ కి తీరని లోటని ఆయన పేర్కొన్నారు.

వారి వెంట జిల్లా కార్యవర్గ సభ్యులు మాజీ జడ్పీటీసీ అందె స్వామి, గూడెం లక్ష్మీ, మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి, సహాయ కార్యదర్శి బూడిద సదాశివ, జిల్లా కౌన్సిల్ సభ్యులు అందె చిన్న స్వామి, కాంతాల శ్రీనివాస్ రెడ్డి, తేరాల సత్యనారాయణ, బోయిని సర్దార్ వల్లభాయ్ పటేల్, వివిధ గ్రామాల శాఖ కార్యదర్శులు ఎండీ ఉస్మాన్ పాషా, ఇల్లందుల రాజయ్య, మంద ఎల్లయ్య, ఎలగందుల రాజయ్య, నీల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

సత్యమేవ జయతే



## నల్లబెల్లిలో యూరియా కోసం బారులు తీరిన రైతులు



సత్యమేవ జయతే - నల్లబెల్లి నల్లబెల్లి : యూరియా కోసం నల్లబెల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం ఎదుట రైతులు బారులు తీరారు. యూరియా వచ్చిందని సమాచారం తెలుసుకున్న మండలంలోని పలు గ్రామాల రైతులు ఉదయం 6 గంటలకు పీఏసీఎస్ కార్యాలయం ఎదుట యూరియా బస్తాలకు కోసం క్యూ లైన్లు కట్టారు. ఈ సందర్భంగా అన్నం ఆకారం లేకుండా పొలం పనులను వదులుకొని లైన్లలో నిలబడ్డప్పటికీ తమకు బస్తాలు లభించడం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పదేండ్లపాటు ఏ రోజూ యూరియా కొరత ఏర్పడలేదని, మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన రేవంత్ సర్కార్ ప్రజా పాలన పేరుతో అన్నదాతలను అరిగోశ పెడుతున్నాదని విమర్శించారు. ఎకరానికి సుమారు ఐదు బస్తాల యూరియా అవసరం ఉందని ప్రస్తుతం ఒక రైతుకు ఎకరాకు ఒక బస్తా మాత్రమే ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా అయితే తాము పంటలు ఎలా పండించుకోవాలని ప్రశ్నిస్తున్నారు. అంతేగాక రెండు బస్తాలకు ఒక నానో యూరియాను కట్టబెడుతూ తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని పలువురు రైతులు తెలిపారు.

## గ్రామాల్లో ఉన్న చెరువులకు గోదావరి జలాలు విడుదల చేయాలంటూ రైతుల ధర్నా




సత్యమేవ జయతే - జనగామ జనగామ : బొమ్మకూరు రిజర్వాయర్ నుంచి నీటిని విడుదల చేసి రైతులకు సాగునీరును అందించాలని మాజీ ఎంపీపీ మేకల కళింగ రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం జనగామ మండలంలోని షామీర్పేట గ్రామ కాళోజీ చౌరస్తాలో పలు గ్రామాల రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు.
ఈ సందర్భంగా కళింగ రాజు మాట్లాడుతూ.. గతంలో నిత్యం పచ్చని పంటలతో కలకలలాడిన నేలపై ఈ రోజు ఎండిపోయిన చెరువులు, కాలువలు, పంట పొలాలు దర్శనమిస్తున్నాయన్నారు. రైతులు వేసిన వరి పంట భూగర్భ జలాలు లేకపోవడంతో ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.
ప్రభుత్వం పట్టించుకోని గ్రామాల్లో ఉన్న చెరువులకు గోదావరి జలాలు విడుదల చేయాలని రైతులందరూ రోడ్డెక్కి ధర్నా నిర్వహించడం జరిగిందన్నారు. ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వాళ్లు ఫోన్లో మాట్లాడి మీ సమస్యలను పరిష్కరిస్తామని చెప్పడం జరిగింది.
ఒకవేళ నీటిని విడుదల చేయకపోతే భారీ మొత్తంలో ధర్నాలు, కలెక్టరేట్ ముట్టడి చేస్తామని రైతులు, నాయకులు హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు బైరగోని యాదగిరి గౌడ్, మైపాల్, శంకర్ నాయక్, ఉప్పలయ్య, రవి, సిద్ధులు, స్వామి, డానియల్, పలువురు రైతులు పాల్గొన్నారు.

## క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా పేరును జాతీయస్థాయిలో నిలపాలి : సీఐ నాగార్జున



సత్యమేవ జయతే - కల్వకుర్తి కల్వకుర్తి : అథ్లెటిక్ క్రీడల్లో క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచి పతకాలను సాధించి జిల్లా పేరును జాతీయస్థాయిలో నిలపాలని కల్వకుర్తి సీఐ నాగార్జున కోరారు. శనివారం కల్వకుర్తి పట్టణంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో నాగర్‌కర్నూల్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ విజయేందర్ యాదవ్ , డాక్టర్ స్వాములు ఆధ్వర్యంలో అండర్ 14, 16, 18, 20 విభాగాలలో అథ్లెటిక్ క్రీడలకు జిల్లా స్థాయి క్రీడాకారుల ఎంపిక ను నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి సీఐ నాగార్జున, ఎస్సై మాధవరెడ్డి , పట్టణ రెండో ఎస్సై రాజశేఖర్ ముఖ్యఅతిథిగా హాజరై క్రీడాకారుల ఎంపికను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో సీఐమాట్లాడుతూ క్రీడాకారులు రాష్ట్రస్థాయి క్రీడలకు వెళ్లినపుడు నిర్వాహకులు సూచించిన జాగ్రత్తలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.
క్రీడలతో స్నేహ సంబంధాలు బలపడడంతో పాటుగా శారీరక మానసిక ఉత్సాహాలు లభించి ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. క్రీడాకారులకు క్రీడలతో ఉజ్వలమైన భవిష్యత్తు ఉందని వివరించారు. కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారుడు స్కైలాబ్ పీడీలు ప్రకాష్ రాజేంద్రప్రసాద్, అంజయ్య, జగన్, క్రీడాకారుల తల్లిదండ్రులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డ పుట్టిందని అమ్మకానికి పెట్టిన తల్లిదండ్రులు.. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో దారుణ ఘటన

**- మధ్యవర్తుల సాయంతో పసిబిడ్డల విక్రయించిన వైనం**

**- రూ.2 లక్షలకు పసికందు విక్రయం**

**- 11 రోజుల అనంతరం వెలుగు చూసిన దారుణం**

**- సీడీపీవో ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు**



సత్యమేవ జయతే - నిజామాబాద్
నిజామాబాద్ : ఆడ పుట్టడంతో ఆమెను పోషించడం బరువుగా భావించిన తల్లిదండ్రులు ఎలాగైనా భారం తగ్గించుకోవాలని నిశ్చయించుకున్నారు. దీంతో నవ మాసాలు మోసి తన రక్తం పంచుకొని పుట్టిన ఆడబిడ్డను నిర్దాక్షిణ్యంగా ఇతరులకు విక్రయించడం బిడ్డలు లేని తల్లిదండ్రులకు ఆవేదన కలిగించింది.
తమకు పుట్టిన పసిబిడ్డను మధ్యవర్తుల సాయంతో మహారాష్ట్ర ప్రాంతానికి చెందినవారికి గ్రహించిన ఘటన చైల్డ్ వెల్ఫేర్ అధికారిని ఫిర్యాదు చేయడంతో ఈ విషయంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. నిజామాబాద్ ఒకటో టౌన్ ఎస్‌హెచ్‌వో రఘుపతి వెల్లడించిన వివరాల ప్రకారం.. నిజామాబాద్ నగరంలోని మిర్చి కాంపౌండ్ ప్రాంతానికి చెందిన ముత్యాలమ్మ, వెంకట్రావు లకు అప్పటికే నలుగురు ఆడబిడ్డలు ఉన్నారు.
జూన్ 30న ఐదో సంతానంలో సైతం ఆడబిడ్డ పుట్టింది. దీంతో ఆడబిడ్డలను పోషించడం తమకు భారమవుతుందని ఆ తల్లిదండ్రులు అదే ప్రాంతానికి చెందిన ఉమారాణి అనే మహిళ తమకు పరిచయస్తులు అయిన నాగమణి అనే మహిళతో కలిసి మహారాష్ట్రలోని సోలాపూర్ కు చెందిన వ్యక్తి కి వారి ఐదో సంతానమైన పసిబిడ్డను ఈనెల 6న రూ.2 లక్షల కు విక్రయించారు. పసిపాపను విక్రయించిన విషయం తెలియడంతో సీడీపీవో సౌందర్య శుక్రవారం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నట్లుగా ఎస్‌హెచ్‌వో రఘుపతి వెల్లడించారు.

## నేటికీ కలగానే మెగా టెక్స్‌టైల్ పార్క్ నిర్మాణం.. తోళ్ల పరిశ్రమ మూసివేతతో ఉపాధి కరువు




సత్యమేవ జయతే - హనుమకొండ హనుమకొండ : దేశాయిపేట తోళ్ల పరిశ్రమను మినీ లెదర్ పార్కుగా మార్చాలని కేవీపీఎస్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ డిమాండ్ చేశారు. శనివారం హనుమకొండ రాంనగర్‌లోని కేవీపీఎస్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు ఓరుగంటి సాంబయ్య అధ్యక్షతన కేవీపీఎస్ హనుమకొండ జిల్లా కమిటి సమావేశం జరిగింది.
ఈ సమావేశంలో పాల్గొన్న సంపత్ మాట్లాడుతూ.. గత కొన్ని సంవత్సరాలుగా దేశాయిపేటలోని తోళ్ల పరిశ్రమను మూసివేయడంతో దానిమీద ఆధారపడి జీవిస్తున్న అనేకమంది ఉపాధి కూలిపోయారని, పరోక్షంగా కొన్ని వందల కుటుంబాలు ఆర్థికంగా నష్టపోయాయని, ఆ తోళ్ల పరిశ్రమ వలన నీరు కలుషితం అవుతుందని, దుర్గంధం, చెడు వాసన వస్తుందని చుట్టుపక్కల కాలనీలోని ప్రజలు ఫిర్యాదులు చేయడంతో అప్పటి ప్రభుత్వం ఆ పరిశ్రమను మూసివేసిందని అన్నారు.

**- ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చి..**

పరిశ్రమ మూయడం వలన ఉపాధి కోల్పోయిన వారందరికీ మామునూరులో మెగా టెక్స్‌టైల్ పార్క్ నిర్మించి అందులో వారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చిందని, మెగా టెక్స్ టైల్ పార్క్ నిర్మాణం నేటికీ కలగానే మిగిలిపోయిందని, అనేకమంది నిరుద్యోగులు టెక్స్‌టైల్ పార్క్ నిర్మాణం పూర్తయితే తమకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆర్థికంగా కుటుంబాలు బాగుపడతాయని ఎదురుచూస్తున్నా ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని ఆరోపించారు.
రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమైనా మెగా టెక్స్‌టైల్ పార్కు నిర్మాణం పూర్తి చేసి ఈ జిల్లా నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని, అలాగే దేశాయిపేట తోళ్ల పరిశ్రమ భూములను అందులోని మిషనరీలను ఆజాంజాహి మిల్లు వలే ఈ ప్రభుత్వం అమ్మడానికి ప్రయత్నాలు చేస్తుందని, ఆ భూములను అమ్మకుండా అందులో మినీ టెక్స్‌టైల్ పార్కు నిర్మించి నిరుద్యోగ యువతకు, ఉపాధి లేని దళితులకు లెదర్ సంబంధిత ఉత్పత్తుల శిక్షణనిచ్చి వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలని అలా కాకుండా ఆ భూములను వేరే వాటికి కేటాయించిన, అమ్మిన కేవీపీఎస్ ఆధ్వర్యంలో దశల వారీగా ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు దూడపాక రాజేందర్, ముడుసు నారాయణ, సహాయ కార్యదర్శులు గడ్డం అశోక్, దానబోయిన రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు శనిగరపు జనార్ధన్, శనిగరపు భాస్కర్, ఎనగందుల బాబురావు, బొట్ల సారంగం, సిరిమిళ్ళ సుభద్ర పాల్గొన్నారు.

# మక్తల్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి తారు రోడ్డు : మంత్రి వాకిటి శ్రీహరి



సత్యమేవ జయతే - మహబూబానగర్ మహబూబానగర్ : మక్తల్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి తారు రోడ్డు సౌకర్యం కల్పిస్తామని రాష్ట్ర పశు సంవర్ధక, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. శనివారం నారాయణ పేట జిల్లా ఊట్కూర్ మండలంలోని బిజ్వారం గ్రామం నుంచి కొత్తపల్లి గ్రామానికి రూ. 1 కోటి 90 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణం, అవసలోనిపల్లిలో రూ. 20 లక్షల వ్యయంతో నూతన గ్రామ పంచాయతీ బిల్డింగ్ నిర్మాణం పనులకు భూమి పూజ చేసి ప్రారంభించారు.
మంత్రి మాట్లాడుతూ పార్టీలకతీతంగా, నియోజక వర్గ అభివృద్ధే ధ్యేయంగా కృషి చేస్తున్నామని తెలిపారు. ఎమ్మెల్యేగా తన పదవీకాలం పూర్తయ్యే నాటికి నియోజకవర్గంలోని ప్రతి మారుమూల గ్రామానికి తారు రోడ్డు సౌకర్యం కల్పిస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యాయని, గడువులోగా ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకుంటే అదనంగా మరో 3500 ఇండ్ల మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు.
బిజ్వారం గ్రామంలో పశు వైద్య కేంద్రం ఏర్పాటు, అవసలోని పల్లిలో 5 ఎకరాల స్థలంలో ప్రభుత్వ పాఠశాల, అంగన్వాడీ బిల్డింగ్, వైద్య శాల, ఇతర ప్రభుత్వ నిర్మాణాలను ఒకే దగ్గర చేపట్టేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.
కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సూర్య ప్రకాష్ రెడ్డి, మాజీ ఎంపీపీ మణెమ్మ, తహసీల్దార్ రవి, ఎంపీడీవో ధనుంజయ గౌడ్, పీఆర్ ఈఈ హీర్యానాయక్, డీఈ కళ్యాణ్ రెడ్డి, సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర నాయకుడు కృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి సలీం, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు విగ్నేశ్వర్ రెడ్డి, నాయకులు బసవరాజ్ గౌడ్, మహేశ్వర్ రెడ్డి, లింగం, సత్యనారాయణ రెడ్డి, నాగేష్ గౌడ్, సుధాకర్ రెడ్డి, అశోక్, వీర రాఘవరెడ్డి, మహమ్మద్ ఖుర్షిద్, తదితరులు పాల్గొన్నారు.

## జులై 15న టీసీఈఐ ఎక్సలెన్స్ అవార్డ్స్ గ్రాండ్ ఫినాలే

సత్యమేవ జయతే - మాదాపూర్ మాదాపూర్ : తెలంగాణ చాంబర్ ఆఫ్ ఈవెంట్స్ ఇండస్ట్రీ (టీసీఈఐ) ఆధ్వర్యంలో టీసీఈఐ ఈవెంట్ ఎక్సలెన్స్ అవార్డ్స్ 2025 గ్రాండ్ ఫినాలేను ఈ నెల 15న గండిపేటలోని సవాయ కన్వెన్షన్‌లో నిర్వహించనున్నారు. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమం పరిశ్రమలో ఉన్న అసాధారణ ప్రతిభ, వినూత్న, అంకితభావాన్ని గుర్తించే వేడుకగా అవార్డుల ప్రదానోత్సవాన్ని నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో కార్యక్రమ పోస్టర్‌ను మాదాపూర్‌లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో హైటెక్స్ బిజినెస్ హెడ్ శ్రీకాంత్, టీసీఈఐ అధ్యక్షుడు బాలరాం బాబు, జనరల్ సెక్రటరీ రవి బూరా, ట్రెజరర్ తౌఫిక్ ముహమ్మద్ ఖాన్, కన్వీనర్లు, కో-కన్వీనర్ల తో కలిసి ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా టీసీఈఐ అధ్యక్షుడు బాలరాం బాబు, టీసీఈఐ ఈవెంట్ ఎక్సలెన్స్ అవార్డ్స్ 2025 కన్వీనర్ రమేశ్ కే ముప్పన




కార్యక్రమానికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఈ సంవత్సరం అవార్డ్స్‌కు 400కిపైగా నామినేషన్లు రావడం జరిగిందని, వీటిలో 'పెర్ల్ ఆఫ్ హైదరాబాద్' కేటగిరీలో 80కు పైగా విభాగాలు, 'జెమ్ ఆఫ్ ఇండియా' కేటగిరీలో 15 విభాగాలు ఉన్నట్లు తెలిపారు. భారత ఈవెంట్స్ రంగం ఎంతో వేగంగా విస్తరిస్తోందని పేర్కొన్నారు. అవార్డ్స్ ఎంపిక ప్రక్రియలో భాగంగా జులై 6 న హైటెక్స్‌లో నిర్వహించిన షోకేస్ ఈవెంట్‌లో భాగంగా నామినీలు తమ జ్యూరీ సభ్యుల ఎదుట ప్రదర్శించిన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టీసీఈఐ ఈవెంట్ ఎక్సలెన్స్ అవార్డ్స్ 2025 కో-కన్వీనర్లు సుధాకర్ యరబాదీ, హరీష్ రెడ్డి, వందన రాజా (టైటిల్ స్పాన్సర్), శు భంకర్ మహారథీ, నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్‌పామ్ సాగు పెంచాలి : మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



సత్యమేవ జయతే – నల్గొండ నల్గొండ : నల్లగొండ జిల్లాలో ఆయిల్‌పామ్ సాగు 50 వేల ఎకరాలకు పెంచాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి ఉద్యాన శాఖపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీని యుద్ధ ప్రాతిపాదికన 100 టిపిహెచ్ (గంటకు వంద టన్నులు) సామర్థ్యం గల ఫ్యాక్టరీ ఏర్పాటు ఆగస్టు మాసంలో ప్రారంభించాలని పతంజలి కంపెనీ ప్రతినిధులకు సూచించారు.

ఆయిల్‌పామ్ పంట సాగుతో రైతులకు ఆదాయం పెరుగుతుందన్నారు. ఒకసారి నాటితే 30 ఏండ్ల వరకు పంట దిగుబడి వస్తుందన్నారు. నీటి వసతి కలిగిన రైతులందరు ఆయిల్‌పామ్, ఇతర ఉద్యాన పంటల సాగు వైపు మళ్లాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ఈ పంటలకు భారీ రాయితీలు, మార్కెటింగ్ వసతి కల్పిస్తునందున సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి పిన్నపురెడ్డి అనంతరెడ్డి, పతంజలి డీజీఎం యాదగిరి, మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

## అత్యవసర పరిస్థితుల్లో గుండెపోటు వస్తే.. లక్ష మందికి సీపీఆర్‌పై అవగాహన




సత్యమేవ జయతే – కుత్బుల్లాపూర్‌కుత్బుల్లాపూర్ : అత్యవసర పరిస్థితుల్లో గుండె పోటు వస్తే సిపిఆర్ తో మనిషి ప్రాణాలు కాపాడే ఆస్కారం ఉంటుందని తెలిపారు. ప్రముఖ కార్డియో సర్జన్, స్టార్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డా గోపీచంద్ మన్నం అన్నారు. అకాడమీ ప్రాజెక్ట్ పల్స్ అనే శక్తివంతమైన లక్ష మందికి సీపీఆర్ అవగాహన కల్పించేందుకు కార్యక్రమాన్ని సుచిత్ర అకాడమీలో శనివారం ప్రారంభించింది.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సగటున సంవత్సరానికి 2 లక్షల మంది గుండె సంబంధిత వ్యాధులతో మరణిస్తున్నారని.. అందులో కార్డియాక్ అరెస్ట్ తీవ్రంగా ఉందని తెలిపారు. సీపీఆర్ అనే ఆయుధంతో గుండె పోటు వచ్చిన వారిని బ్రతికించే అవకాశం ఉందని అన్నారు. ఐతే మొదటగా సీపీఆర్ అనే ప్రక్రియ గురించి విద్యార్థి దశలో ఉన్నప్పుడే అవగాహన కల్పించడం ద్వారా ఆసుపత్రికి వెళ్లేలోపు వారికి గుండె కొట్టుకునే విధంగా చేయడం సాధ్యమవుతుందని తెలిపారు.

సుచిత్ర అకాడమీ ఇప్పుడు మాల్స్, జిమ్, పాఠశాలలు గేటెడ్ కమ్యూనిటీకి ప్రాజెక్ట్ పల్స్‌ను తీసుకువెళ్లడానికి సన్నాహాలు చేస్తోందని, సాధారణ ప్రదేశాలను అత్యవసర పరిస్థితులలో సిద్ధంగా ఉండే హబ్‌లుగా మార్చడమే లక్ష్యమన్నారు. ఇది కేవలం ఒక పాఠశాల ప్రాజెక్ట్ కాదని, ఇది ఒక సామాజిక మిషన్. సీపీఆర్ అవగాహన సాధారణ పౌరులను ప్రాణరక్షకులుగా మార్చగలదన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రముఖ కార్డియో సర్జన్, స్టార్ హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ పద్మశ్రీ డా గోపీచంద్ మన్నమ్ ,ఆయుష్ ఎమర్జెన్సీ సర్వీసెస్ వ్యవస్థాపకుడు డా. రాహుల్ కట్ట, సుచిత్ర అకాడమీ ఫౌండర్ ప్రవీణ్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఏడుపాయలలో అధిక శాతం మరణాలు కల్తీ కల్లుతోనే..



సత్యమేవ జయతే – మెదక్ మెదక్ : పాపన్నపేట మండల పరిధిలోని దాదాపు అన్ని గ్రామాల్లో కల్తీ కల్లు అడ్డు అదుపూ లేకుండా కొనసాగుతుంది. వందకు తొంబై శాతం దుకాణాలను ఎలాంటి అనుమతులు లేకుండా నడిపిస్తున్నారు. ముఖ్యంగా ఏడుపాయలలో మంజీరా నది ఒడ్డున ఏలాంటి అనుమతులు లేకుండా అక్రమ కల్లు దుకాణం కొనసాగుతుంది. మంజీరా నది చెక్ డ్యాం సమీపాన స్నానగట్ల ఒడ్డున అక్రమ కల్లు దుకాణం ఉండడంతో కల్తీ కల్లు తాగి భక్తులు నీటిలో స్నానానికి దిగి చనిపోతున్నారు.

ఏడుపాయలలో ఎంత లేదన్నా సగటున నెలకు ముగ్గురు చొప్పున మృత్యువాత పడుతున్నారు. వారు తాగింది కల్తీ కల్లు కావడంతో అది తాగి నీటిలో మునిగిన వారు మళ్లీ గడ్డకు వచ్చిన దాఖలాలు లేవు. పాపన్నపేట మండలంలో ఎక్కడ కూడా ఈత చెట్లు కానీ తాటి చెట్లు కానీ లేకపోవడంతో దాదాపు కల్లు మొత్తం కల్తీ మయమే.. కల్లు తయారీలోముఖ్యంగా నిషేధిత మత్తు పదార్థమైన అల్ఫాజోలం, డైజో ఫామ్, గంజాయి పౌడర్ లాంటి మత్తు పదార్థాలను వాడడంతో తాగేవారు మత్తుకు బానిసలైపోతున్నారు. దీనికి అలవాటు అయిన వారు అది లేకుండా ఉండలేకపోతున్నారు. ఒకవేళ కల్లుకు అలవాటు పడినవారు. ఒకటి రెండు రోజులు లేకుంటే వింతగా ప్రవర్తిస్తూ పిచ్చిపిచ్చిగా చేస్తున్నా.. దాఖలాలు కోకొల్లలు, గతంలో సమ్మక్క సారక్క జాతరకు వెళ్లిన ఆర్టీసీ డ్రైవర్ కల్లు లేక వింతగా ప్రవర్తించడంతో అక్కడి ఆర్టీసీ ఆర్ఎం, వీరి ప్రవర్తనకు కారణమైన కల్లు గురించి తెలుసుకొని వారిని తమ డిపోకు రిటర్న్ పంపించారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ముఖ్యంగా ఏడుపాయల, నాగసానిపల్లి కొత్తపల్లి, ఎల్లాపూర్, యూసఫ్ పేట, మిన్పూర్, చిత్రియాల్, గాజుల గూడెం కొడపాక, మల్లంపేట లింగయ్య పల్లి తదితర గ్రామాల్లో అక్రమ కల్లు దుకాణాలు నడపడమే కాకుండా విపరీతమైన కల్తీ జరుపుతున్నారు.

మత్తును బట్టి కల్లు సీసా ధర నిర్ణయిస్తున్నారంటే పరిస్థితి ఏవిధంగా ఉందో అర్థమవుతుంది. ఇంకా కొన్ని దుకాణాల్లో మత్తు కావాలంటే చీపురు పుల్లతో మత్తులో ముంచి కల్లు బాట్లో అది మరి కల్లు రేటు డిసైడ్ చేస్తున్నారు. ఇటీవల కాలంలో హైదరాబాద్ కూకట్‌పల్లిలో కల్తీకల్లు తాగి పలువురు ప్రాణాలు పోగొట్టుకున్నప్పటికీ మండలంలో మాత్రం ఎలాంటి చొరవ తీసుకున్న దాఖలాలు లేవు. అల్ఫాజోలం కిలో ఒక్కింటికి రూ.5 లక్షల నుండి 7 లక్షల వరకు పూణే నుండి కొనుగోలు చేస్తున్నట్లు సమాచారం. సంబంధిత అధికారులు ఇప్పటికైనా కల్తీకల్లు దుకాణాలపై కొరడా ఝుళిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# ప్రమాదాలు చేస్తే డ్రైవింగ్ లైసెన్స్ రద్దు : మంత్రి పొన్నం ప్రభాకర్





సత్యమేవ జయతే – నల్గొండ నల్గొండ : ప్రమాదాలు చేస్తే డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేసేలా భవిష్యత్‌లో చర్యలు చేపట్టనున్నట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అలాగే వాహనాల వెనుక వైపు రిఫ్లెక్టర్ రేడియం స్టిక్కర్లను తప్పనిసరిగా వేసుకునే విధంగా జీఓ తీసుకురానున్నట్లు, డ్రైవింగ్ ట్రైనింగ్ సెంటర్లను ఏర్పాటు చేసే ఆలోచనలో ఉన్నట్లు చెప్పారు. శనివారం మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి నల్లగొండ జిల్లా కేంద్రం సమీపంలోని దండంపల్లి వద్ద రూ.8 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అంతకు ముందు తిప్పర్తిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మాడ్గులపల్లిలో నూతన భవనాల నిర్మాణం, నల్లగొండ బస్టాండ్‌లో ఈ ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించారు. అనంతరం మంత్రి పొన్నం మాట్లాడుతూ నిర్లక్ష్యంగా వాహనం నడపడం, వాహనం ఫిట్‌నెస్ లేకపోవడం వంటి కారణాల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. వీటిని తగ్గించేందుకు ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ ఉపయోగపడుతుందని తెలిపారు. మనిషికి జబ్బు చేసినప్పుడు సీటీ స్కాన్ తీసిన విధంగానే ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్‌లో సాంకేతిక పరికరాల సహాయంతో సుమారు 15 అంశాల్లో వాహనం రోడ్డుపై తిరిగేందుకు పనికి వస్తుందా లేదా అన్నది నిర్ధారిస్తుందని తెలిపారు.

– రాష్ట్ర వ్యాప్తంగా 17 ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్లు

రవాణా రంగంలో సాంకేతిక విప్లవాన్ని తీసుకురావాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. ఇందులో భాగంగానే రాష్ట్ర వ్యాప్తంగా ఒక్కొక్కటి 8 కోట్ల రూపాయల వ్యయంతో 17 ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఇప్పటివరకు రవాణా శాఖ ద్వారా స్క్రాపింగ్ పాలసీని తీసుకువచ్చామని, ఏటీసీ వల్ల ప్రతి వాహనం వాహన సారథి పరిధిలోకి వచ్చే విధంగా తెలంగాణను వాహన సారథిలో భాగస్వామ్యం చేసినట్లు చెప్పారు. భవిష్యత్‌లో డ్రైవింగ్ లైసెన్స్ టెస్ట్ లను ఆటోమేటిక్‌గా నిర్వహించి ఆ టెస్ట్ లో పాస్ అయితేనే డ్రైవింగ్ లైసెన్స్ ఇచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు.

మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు వల్ల 20 నెలల్లో 200 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం చేసినట్లు చెప్పారు. నల్లగొండ జిల్లాకు 70 ఈ ఎలక్ట్రిక్ బస్సులు ఇవ్వగా, 10 బస్సులు నార్కెట్‌పల్లికి, మిగతావి ఇతర ప్రాంతాలకు తిప్పనున్నట్లు వెల్లడించారు. నార్కెట్‌పల్లికి 80 కొత్త బస్సులు కావాలని, అలాగే నూతన డిపో ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని రవాణా శాఖ మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ శ్రీవాణి, ఎస్పీ శరత్ చంద్ర పవార్, స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ అమిత్ నారాయణ, రవాణా శాఖ కమిషనర్ చంద్రశేఖర్, విశ్రాంత ఆర్టీఓ మోహన్ రెడ్డి, ఆర్టీఓ మెంబర్లు రాజిరెడ్డి, రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

# సాగు నీటి కోసం.. ఆశగా రైతుల ఎదరుచూపులు



సత్యమేవ జయతే – సిద్దిపేట సిద్దిపేట : సాగు నీటి కోసం సిద్దిపేట జిల్లా రైతులు ఆశగా ఎదరు చూస్తున్నారు. రిజర్వాయర్‌ల నుంచి సాగునీటిని విడుదల చేసి తమను ఆదుకోవాలని కోరుతున్నారు. వర్షాలు సరిగా లేక పోవడంతో వేసిన విత్తనాలు ఎండిపోతున్నాయి. నారు మళ్లు ముదిరిపోతున్నాయి. ఈ సమయంలో రైతులకు సాగునీటిని విడుదల చేస్తే ఎంతో ప్రయోజనం ఉంటుంది. రిజర్వాయర్లను నింపి అక్కడి నుంచి మా చెరువులకు నీటిని విడుదల చేస్తే భూగర్భజలాలు పెరిగి గతంలో మాదిరిగా తాము సాగు చేసుకోవచ్చు అంటున్నారు. జూలై మాసం సగం పూర్తి కావోస్తున్నా ఇప్పటి వరకు సరైన వర్షాలు కురవక పోవడంతో రైతుల్లో ఆందోళన నెలకొంది. విత్తనాలు వేస్తే అవి మట్టిలోనే వట్టిపోతున్నాయి. మరి కొన్ని చోట్ల మొక్కలు ఎండి పోతున్నాయి. పెట్టిన పెట్టుబడులు మునిగే ప్రమాదం నెలకొంది అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరి నాట్లు వేద్దామంటే నీళ్ల లేక వరి నార్లు ముదిరిపోతున్నాయన్నాయని ఆందోళన చెందుతున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మండుటెండల్లో కూడా కాళేశ్వర జలాలను విడుదల చేయడంతో చెరువులు నిండుకుండలా ఉండేవి. వర్షాకాలం ప్రారంభం కాగానే కొద్ది పాటి వర్షానికి చెరువులు నిండిపోయేవి. దీంతో పుష్కలంగా సాగు నీరు అందింది. ప్రస్తుతం వర్షాలు లేక.. ఇటు సాగు నీరు లేక రైతుల్లో ఆందోళన నెలకొంది.

– రైతుల చూపు రిజర్వాయర్ల చూపు

సిద్దిపేట జిల్లాలోని కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన రిజర్వాయర్ల వైపు ఆశగా రైతులు ఎదురుచూస్తున్నారు. ప్రస్తుత సమయంలో రిజర్వాయర్ల నుంచి నీటిని విడుదల చేస్తే తాము సాగు పనులు చేసుకోవచ్చు అని రైతులు చెబుతున్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆదిశగా ఆలోచన చేయాలని రైతులు కోరుతున్నారు. సాగు నీటి విడుదలలో కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు.ఉన్న ప్రాజెక్టులో నీటిని నింపి విడుదల చేయాల్సిన ప్రభుత్వం రైతులను పట్టించుకోవడం లేదు. ఉన్న ప్రాజెక్టులను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టును నిర్వీర్యం చేసే కుట్రలు చేస్తోందని రైతులు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం సిద్దిపేట జిల్లా పరిధిలోకి వచ్చే రిజర్వాయర్లను చూస్తే రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట జిల్లాల సరిహద్దులోని అన్నపూర్ణ రిజర్వాయర్ సామర్థ్యం 3.5 టీఎంసీల సామర్థ్యం కాగ మూడు టీఎంసీలు నింపారు. ప్రస్తుతం ఇందులో 1.22 టీఎంసీలు, రంగనాయక సాగర్ రిజర్వాయర్ సామర్థ్యం 3 టీఎంసీలు కాగ 2.9 టీఎంసీలు నింపారు. ప్రస్తుత నీటి మట్టం 1.05 టీఎంసీలు, తోగుట మండలంలోని మల్లన్నసాగర రిజర్వాయర్ సామర్థ్యం 50 టీఎంసీలు కాగ యాసంగి సాగు సమయంలో 18.5టీఎంసీల నీటిని నింపారు. ప్రస్తుతం 10 టీఎంసీలు ఉన్నాయి. మర్కూక్ మండలంలోని కొండ పోచమ్మ రిజర్వాయర్ సామర్థ్యం 15 టీఎంసీలు కాగ 10 టీఎంసీల నీటిని నింపగా ప్రస్తుతం 4.96 టీఎంసీల నీళ్లు మాత్రమే ఉన్నాయి. ప్రస్తుతం ఆయా రిజర్వాయర్లకు నీటిని విడుదల చేసి ఆ రిజర్వాయర్ల పరిధిలోని చెరువులు, కుంటలు నింపాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

– ఆందోళనలో రైతాంగం..

జిల్లాలో కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన రిజర్వాయర్ల వైపు రైతాంగాం చూస్తోంది. రిజర్వాయర్లను కాళేశ్వర జలాలతో నింపి మా చెరువులకు నీటిని విడుదల చేస్తే భూగర్భజలాలు పెరిగి గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సాగు చేసుకున్న తరహాలో తాము సాగు చేసుకోవచ్చు అంటు ఆశగా సాగు నీటి కోసం రైతులు చూస్తున్నారు. ఇప్పటి వరకు సరైన వర్షాలు కురవక పోవడంతో రైతుల్లో ఆందోళన నెలకొంది. కొన్ని ప్రాంతాల్లో విత్తనాలు వేస్తే అవి మట్టిలోనే వట్టిపోతున్నాయి. మరి కొన్ని చోట్ల మొక్కలు ఎండి పోతున్నాయి. పెట్టిన పెట్టుబడులు మునిగే ప్రమాదం నెలకొంది అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరి నాట్లు వేద్దామంటే నీళ్ల లేక వరి నార్లు ముదిరిపోతున్నాయని రైతులు తెలుపుతున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మండు టెండల్లో కాళేశ్వర జలాలను చెరువులకు విడుదల చేయడంతో చెరువులు నిండుకుండలా ఉండేవి. వర్ష్యాకాలం ప్రారంభం కాగానే కొద్ది పాటి వర్షానికి చెరువులు నిండిపోయేవి.దీంతో పుష్కలంగా సాగు నీరు అందింది. గత వేసవిలో కాళేశ్వర జలాలను విడుదల చేయక పోవడం మూలంగా చెరువులు ఎండి పోయాయి. భూగర్భ జలాలు అడుగంటి పోయాయి. ప్రస్తుత పరిస్థితుల్లో కాళేశ్వర జాలలు వచ్చే పరిస్థితులు కనిపించడం లేదు. జిల్లాలోని రిజర్వాయర్లు డెడ్ స్టోరేజిలో ఉన్నాయి. దీంతో రైతుల్లో ఆందోళన నెలకొంది.

– అప్పుడు పుష్కలంగా సాగు నీరు

సిద్దిపేట జిల్లాలో కాళేశ్వర ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన రిజర్వాయర్లు డెడ్ స్టోరేజీకి పడిపోతున్నాయి. రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండపోచమ్మ రిజర్వాయర్లు ఉన్నాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కాళేశ్వరం నీటితో కళకళలాడిన రిజర్వాయర్లు నేడు నీళ్లు లేక బోసి పోయి కనిపిస్తున్నాయి. కేసీఆర్ ప్రభుత్వ హాయంలో ఎక్కడో పుట్టిన గోదావరి నీళ్లు ఇక్కడి తీసుకవచ్చి బీడు బారిన పొలాలను పారించారు. రికార్డు స్థాయిలో రిజర్వాయర్లను, ప్రధాన కాల్వలను పూర్తి చేయించి ప్రతి చెరువు, వాగును, చెక్‌డ్యాంలను మండుటెండల్లో నింపారు. దీంతో యాసంగి, వానకాలంలో రైతులు పుష్కలంగా పంటలను పండించారు. గుంట జాగ లేకుండా అచ్చుకట్టి భూమికి బరువయ్యేలా పంటలు పండించారు. అలాంటి జిల్లాలో ప్రస్తుతం కరువు పరిస్థితులు నెలకొనే అవకాశాలు కనిపిస్తున్నాయి. జిల్లా రైతాంగానికి సాగు నీరు అందించే అవకాశాలు తక్కువగానే కనిపిస్తున్నాయి. ఈ రాష్ట్ర ప్రభుత్వం అసలు రైతుల గురించి పట్టించుకోవడం లేదు. కనీసం కట్టిన ప్రాజెక్టులకు నింపి రైతులకు సాగు నీరు అందిద్దామనే ఆలోచన సైతం అధికార పార్టీకి రావడం లేదని రైతులు వాపోతున్నారు. అసలే వర్షాలు కురవడం లేదు. దీంతో రైతాంగం పరేషాన్‌లో ఉంది.

## బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ రోజుకో మాట

## బి ఆర్ ఎస్ వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్.





సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా. బీసీ రిజర్వేషన్ రిజర్వేషన్ పై కాంగ్రెస్ ప్రభుత్వం తీరును వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ విమర్శించారు శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీ డెకరేషన్ ద్వారా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ చేశారు. కానీ ఇప్పుడు 18 నుంచి 20 నెలలు గడుస్తున్న హామీ అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు .. కార్యక్రమంలో బీసీ కమిషన్ మాజీ మెంబర్ శుభప్రద్ పటేల్ వికారాబాద్ టౌన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు గోపాల్ ముదిరాజ్ యువనాయకుడు రాజేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సత్యమేవ జయతే



# బల్కంపేట ఎల్లమ్మ టెంపుల్‌లో అసలేం జరుగుతోంది.. రెండేళ్లవుతున్నా ఇంకా ఇంఛార్జ్ పాలనలోనే..



సత్యమేవ జయతే - బల్కంపేటబల్కంపేట : అసలేం జరుగుతోంది బల్కంపేట ఎల్లమ్మ దేవాలయంలో.. అనే సందేహం భక్తుల్లో నెలకొంది. భక్తుల కొంగు బంగారంగా విరాజిల్లుతున్న బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారి దేవాలయం తెలంగాణ ఆవిర్భావం తరువాత గత దశాబ్ద కాలంలో విశేష ప్రగతి సాధించింది. తెలంగాణ మొదటి సీఎం కేసీఆర్ సారథ్యంలో అప్పటి మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ నేతృత్వంలో బల్కంపేట ఎల్లమ్మ దేవాలయం, మునుపటి రోజులతో పోల్చలేనంతగా ప్రగతి బాట పట్టింది. అప్పటి మంత్రి తలసాని దేవాలయానికి ఇరువైపులా నిర్మించ తలపెట్టిన భారీ షెడ్ల నిర్మాణాలకు దాతలు ఉదారంగా తమ వంతు చేయూతనందించారు. ఈ షెడ్ల నిర్మాణాలతో ఆలయ పరిసరాల్లో సేదదీరే భక్తులకు ఎండ, వానల నుండి ఎంతో ఉపశమనం కలిగింది.

అమ్మవారి కల్యాణోత్సవం, బోనాలు, దసరా నవరాత్రులు వైభవంగా నిర్వహిస్తుండడంతో దేవాలయానికి భక్తుల తాకిడి ఊహించని విధంగా పెరిగింది. ఆషాడ మాసం వచ్చిందంటే అమ్మవారి దర్శనానికి భక్తులు పోటెత్తుతారు. ఆషాడ మాసం ఆది, మంగళవారాల్లో అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తుల సంఖ్య దాదాపు 35 వేల నుండి ఒక లక్షకు చేరుతుంది. ఇక హుండీల లెక్కింపు ద్వారా వార్షికాదాయం దాదాపు నాలుగు కోట్లకు పై మాటే. ఇతర మార్గాల ద్వారా వచ్చే ఆదాయం కలిపితే, మొత్తం వార్షికాదాయం రూ. 7 కోట్లకు పై మాటేనని తెలుస్తోంది.

ఇంతటి ప్రాముఖ్యత ఉన్న దేవాలయ నిర్వహణ ఇప్పుడు గాలిలో దీపంలా మారింది. గ్రేటర్ పరిధిలో నిత్యం భక్తులతో కిటకిటలాడుతున్న దేవాదాయ శాఖకు చెందిన 3 (ఏ) (2) స్థాయి దేవాలయమైన బల్కంపేట ఎల్లమ్మ దేవాలయానికి పూర్తి స్థాయి ఈవో లేకపోవడం అతి పెద్ద లోటు. అమ్మవారిని భక్తి శ్రద్ధలతో కొలిచే భక్తులకు లోటు లేదు. అంతే స్థాయిలో అమ్మవారి హుండీ ఆదాయంతోపాటు వివిధ పద్ధతుల్లో విరాళాలు, అమ్మవారికి బంగారు నగలు, ఖరీదైన పట్టు చీరలను భక్తులు సమర్పిస్తుంటారు.

ఇటీవలి కాలంలో ఫిలయన్ అధినేత ముఖేష్ అంబానీ సతీమణి నీతా అంబాని, ఎల్లమ్మ దేవాలయంలో కొనసాగుతున్న నిత్యాన్నదాన పథకానికి తన వంతు చేయూతగా రూ.కోటి విరాళాన్ని అందించిన విషయం తెలిసిందే. ఇంతటి ప్రాముఖ్యత ఉన్న బల్కంపేట ఎల్లమ్మ దేవాలయ నిర్వహణ ఇప్పుడు గాలిలో దీపంలా మారింది.

- ఈవో, సూపరింటెండెంట్ మధ్య కోల్డ్ వార్..

ఇంతటి ప్రాముఖ్యత ఉన్న బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారి దేవాలయం గత రెండేళ్లుగా ఇంఛార్జ్ పాలనలో కొనసాగుతుండడం గమనార్హం. నిత్యం భక్తులతో కిటకిటలాడే దేవాలయంలో భక్తులకు ఏర్పాట్లు, సౌకర్యాల కల్పన, పండుగల నిర్వహణ, టెండర్ల ప్రకటన వంటి కీలకమైన పరిపాలనా పరమైన అంశాలను ఇన్ఛార్జ్ ఈవోలు నిర్వహించలేకపోతున్నారు. దేవాలయ ఈవో బాధ్యతలు నిర్వహిస్తున్నా వారిపై స్థానికుల నుండి వత్తిడి మొదలు, అటెండర్ స్థాయి నుండి సూపరింటెండెంట్ వరకు ఎవరికి వారే గ్రూపులు కట్టి తమదైన సమాంతర వ్యవస్థలను నిర్వహిస్తుండడంతో ఆలయంలో ఆధాత్మిక శోభ నానాటికీ తగ్గుముఖం పడుతోంది.

- సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా..

ముఖ్యంగా దేవాలయ నిర్వహణలో ఉద్యోగులు, అర్చకులు, సిబ్బంది నిర్వాకాలు కొన్ని సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారుతున్నాయి. దేవాలయంలో చోటు చేసుకుంటున్న పరిణామాలను స్థానికులు కొందరు నేరుగా దేవాదాయ శాఖ మంత్రికి రిజిష్టర్ పోస్టులు పంపే వరకు పరిస్థితులు వెళ్లాయి. ఈ నేపథ్యంలో దేవాలయ ఇన్ఛార్జ్ ఈవోగా ఇటీవలే బాధ్యతలు చేపట్టిన మహేందర్ గౌడ్ సీనియర్ అధికారిగా, అందరి సహకారంతో ఎల్లమ్మ అమ్మవారి కల్యాణాన్ని విజయవంతంగా నిర్వహించడంలో విజయం సాధించారు. అయినప్పటికీ ఈవోకు ఒకరిద్దరు ఉద్యోగులు మినహా సూపరింటెండెంట్ నుండి అర్చకుల వరకు సహాయ నిరాకరణ చేస్తున్నట్టు, ఒక రకంగా ఇక్కడ ఈవోకు ఉద్యోగులకు మధ్య కోల్డ్ వార్ జరుగుతున్నట్టు పరిస్థితులు స్పష్టం చేస్తున్నాయి.

- వరుస వివాదాలు.. కానరాని పరిష్కారాలు..

పరిపాలనా వ్యవహారాల్లో బల్కంపేట ఎల్లమ్మ దేవాలయం గత రెండేళ్లుగా తిరోగమన దిశకు మళ్లిందనే చెప్పాలి. గత రెండేళ్ల కాలంలో ఆలయంలో చోటు చేసుకున్న పరిణామాలు సంచలనాలకు తెరతీశాయి. ఆలయ చరిత్రలో ఎన్నడూ జరగని విధంగా ఆలయ ఆవరణలోని సంపులో పడిన ఓ వ్యక్తి దుర్మరణం చెందడం, వెలుగు చూసిన నకిలీ టిక్కెట్ల వ్యవహారం, భక్తుల సౌకర్యార్థం నిర్మించ తలపెట్టిన వాహనాల పార్కింగ్ కాంప్లెక్స్ నిర్మాణాలు ముందుకు కదలకపోవడం వంటి అంశాలు, దేవాలయ పరిపాలనా వైఫల్యాలను ఎత్తి చూపుతోంది. కొద్ది నెలల క్రితం దేవాలయ ఆవరణలో సంపులో పడి మృతి చెందిన వ్యక్తికి సంబంధించిన అంశంపై బాధ్యులెవరనేది ఇప్పటికీ తేలలేదు.

గతంలో వెలుగు చూసిన నకిలీ టిక్కెట్ల వ్యవహారంలో దేవాలయంలో కీలక విభాగాల్లో విధులు నిర్వర్తిస్తున్న వారి ప్రమేయం ఉందనే ఆరోపణలు వినిపిస్తున్నా.. ఓ చిరుద్యోగిని సస్పెండ్ చేసి చేతులు దులుపుకున్నారు. ఇంకేముంది, ఈ వివాదంలో కూడా బాధ్యులను గుర్తించే దిశగా అడుగులు పడలేదు. గత మంత్రి తలసాని చొరవతో ప్రారంభమైన పార్కింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు ఊహించని విధంగా అసంపూర్తిగా నిలిచిపోయాయి. దీంతో రెండేళ్లుగా ఇక్కడి అసంపూర్తి నిర్మాణాలు ఎల్లమ్మ సాక్షిగా తుప్పుబట్టిపోయాయి.

ఇక ఈ పనులు ఇప్పట్లో ముందుకు సాగవని చెప్పకనే చెబుతున్నట్టుగా, ఈ నిర్మాణాల కోసం ఏర్పాటు చేసిన ప్రహరీ గోడలను సదరు కాంట్రాక్టర్ వారం రోజుల క్రితమే తొలగించారు. దీంతో ఇప్పటి వరకు వెచ్చించిన కోట్లాది నిధులు బూడిదలో పోసిన పన్నీరులా మారిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ పార్కింగ్ కాంప్లెక్స్ నిర్మాణాలు నిలిచిపోవడానికి దేవాలయ, దేవాదాయ (ఇంజినీరింగ్ అధికారులు మధ్య లోపించిన సమన్వయమేనని దాతలు సైతం విమర్శిస్తున్నారు.

- ఉన్నతాధికారుల అండదండలు %౧?

%ప్రతిష్టాత్మక బల్కంపేట ఎల్లమ్మ దేవాలయానికి పూర్తి స్థాయి ఈవో నియామకం జరుగకుండా దేవాలయానికే చెందిన కొన్ని శక్తులు పని చేస్తున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇందుకు దేవాదాయ శాఖ చెందిన ఉన్నతాధికారుల సంపూర్ణ సహాయసహకారాలు పుష్కలంగా ఉన్నాయనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

గతంలో మంత్రిగా తలసాని కొనసాగిన సమయంలో దేవాలయానికి సమర్థులైన అధికారుల నియామకం జరిగింది. వీరు తమ పదవీ కాలాన్ని పూర్తిగా ఆలయ అభివృద్ధి అంశాలకే కేటాయించే వారు. అయితే మారిన పరిస్థితుల్లో బల్కంపేట ఎల్లమ్మ దేవాలయానికి పూర్తి స్థాయి ఈవోను నియమించాలనే ఆలోచన అటు ప్రభుత్వానికి గానీ ఆలయ ప్రాశస్త్యం గురించి తెలిసిన దేవాదాయ శాఖ ఉన్నతాధికారులకు గానీ కలగకపోతుండడం ఎల్లమ్మ దేవాలయంలో ఖచ్చితంగా గందరగోళాన్ని మరింత పెంచేందుకు దోహదం చేస్తుందని భక్తులు ఆందోళన చెందుతున్నారు.

## కొండాపూర్ మండలం అంబేద్కర్ యోజన సంఘం, ప్రజా సంఘాల నాయకులతో సమావేశం



కొండాపూర్ శనివారం నాడు కొండాపూర్ మండలం అంబేద్కర్ యోజన సంఘం, ప్రజా సంఘాల నాయకులతో పత్రిక పత్రికా సమావేశం నిర్వహించడం జరిగింది.

శనివారం నాడు కొండాపూర్ మండలం అంబేద్కర్ యోజన సంఘం, ప్రజా సంఘాల నాయకులతో పత్రిక పత్రికా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు పంబల్ల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ నిన్న సంగారెడ్డి ఎంఎల్ఏ చింత ప్రభాకర్ గారు జిల్లా కలెక్టర్ గారిని కలిసి సదాశివపేట మండలం లోని గ్రామాల రైతుల భూములను పరిశ్రమలు పేరిట తీసుకోవడం అన్యాయమని వారి దృష్టికి తీసుకెలడని హర్షిస్తున్నాం. అదేవిధంగా నియోజకవర్గంలోని కంది, సంగారెడ్డి, కొండాపూర్ మండలలో వివిధ గ్రామాల్లో గత ప్రభుత్వంలో కూడా ఇదేవిధంగా అన్యాయంగా నిరుపేద రైతుల భూములను క్రషర్ల పేరిట, ల్యాండ్ పులింగ్, ప్రభుత్వ అవసరాల కోసం అని తీసుకోవడం జరిగింది. వాటి విషయం కూడా స్పందిస్తే బాగుంటుందని నియోజకవర్గ రైతులే కావున వారి పక్షాన కూడా ఇప్పటికైనా ఎమ్మెల్యేగా స్పందించి వారికి న్యాయం చేయాలని అంబేద్కర్ యువజన సంఘం తరఫున ఎమ్మెల్యే గారిని కోడం జరుగుతుంది ఈ సమావేశంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు మోహన్ రాజ్, ఉపాధ్యక్షులు మన్నె నవీన్,, జె. గోపాల్, మచ్చేందర్,. నరసింహారెడ్డి, ఎం.నవీన్, సురేష్,రాజు తదితరులు పాల్గొన్నారురెడ్డి, ఎం.నవీన్, సురేష్,రాజు తదితరులు పాల్గొన్నారు

# గంటల తరబడి క్యూ లైన్‌లో.. అయినా రైతులకు అందని యూరియా





సత్యమేవ జయతే - మెదక్ మెదక్ : యూరియా కోసం రైతులు నిత్యం అరిగోస పడుతున్నారు. మొక్కజొన్న పంటకు యూరియా అవసరం ఉండడంతో రైతులు ఆగ్రోస్. పీఏసీఎస్‌ల వద్ద పడికాపులు కాస్తూ పనులు వదులుకొని యూరియా బస్తాల కోసం నానా తంటాలు పడుతున్నారు. సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండలం పరిధిలోని హైమద్ నగర్ గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో శనివారం 560 యూరియా బస్తాలు రాగా వివిధ గ్రామాలకు చెందిన రైతులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో యూరియా ఇవ్వడానికి సిబ్బందికి తలనొప్పిగా మారింది.

ఒక రైతుకు రెండు బస్తాలు ఇవ్వడంతో తమకు ఎలా చాలుతుందని సిబ్బందిపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు క్యూ లైన్‌లో నిల్చుని గంటల తరబడి ఎలా నిలబడాలని పెద్దపెట్టున నినాదాలు చేయడంతో పీఏసీఎస్ సిబ్బంది ఏమి చేయాలో తెలియకపోవడంతో కొద్దిసేపు నిలిపివేశారు. అటువైపు వెళుతున్న పోలీసులు అక్కడికి చేరుకొని రైతులను సముదాయించి వారిని క్యూ లైన్‌లో నిలుచుండబెట్టి ఒకరి తర్వాత ఒకరు తీసుకోవాలని పేర్కొనడం కనిపించింది.

- పొద్దంతా వేచి ఉండాల్సిన దుస్థితి%౧.

%గతంలో ఎప్పుడూ యూరియా కొరత లేదని ప్రస్తుతం యూరియా కొరత వలన తాము పనులు వదులుకొని రెండు బస్తాల యూరియా కోసం పొద్దంతా వేచి ఉండాల్సిన దుస్థితి నెలకొందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎట్టకేలకు పోలీస్ పహారాలో యూరియాను పంపిణీ చేశారు. చాలామందికి అందకపోవడంతో రైతులు ఆందోళన చెందుతూ వెనుదిరిగి వెళ్లారు. అలాగే దౌల్తాబాద్ మండల కేంద్రంలో ఆగ్రోస్ సెంటర్‌కు 500 యూరియా బస్తాలు రావడంతో అక్కడ కూడా క్యూలైన్ ద్వారా నిలబడి పనులు వదులుకొని యూరియా బస్తాలను రైతులు తీసుకున్నారు.

యూరియాను అందుబాటులో ఉంచాలని ఆయా గ్రామాల రైతులు డిమాండ్ చేస్తున్నారు. కాగా శనివారం దౌల్తాబాద్ మండలానికి పిఎసిఎస్. అగ్రోస్ సెంటర్లకు మొత్తం 1060 పస్తాల యూరియా వచ్చిందని వాటిని రైతులకు ఇవ్వడం జరిగిందని వ్యవసాయ అధికారి సాయికిరణ్ పేర్కొన్నారు.

# విశ్వనగరం అంటే హైటెక్ సిటీ కాదు: ఎంపీ ఈటల రాజేందర్



సత్యమేవ జయతే - హయత్ నగర్‌హయత్ నగర్ : విశ్వనగరం అంటే హైటెక్ సిటీ కాదు.. శివారు ప్రాంతాల కాలనీల్లో కూడా మౌలిక వసతులు కల్పించడమే అభివృద్ధి సాధించడమని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ స్పష్టంచేశారు. శనివారం హయత్ నగర్ డివిజన్‌లో స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డితో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ విశ్వనగరమని హైటెక్ సిటీని చూపుతూ అభివృద్ధి సాధించామని గొప్పలు చెబుతుందే తప్ప నగర శివారు ప్రాంతాల కాలనీల్లో కూడా మౌలిక వససతులైన రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి సదుపాయాలు కల్పించాలని సూచించారు. హైదరాబాద్ శివారులో కొత్తగా విస్తరించిన కాలనీల్లో గానీ, బస్తీల్లో గానీ సమస్యలు చూస్తే గుండె తరుక్కుపోతుందన్నారు. రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి వ్యవస్థ లేకపోవడంతో కాలనీల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. వర్షాకాలంలో వరదలకు ఇండ్లు మునిగిపోతున్నాయి తప్ప వరదలను తరలించేందుకు సరైన స్ట్రామ్ వాటర్ డ్రైన్లు ఏర్పాటు చేయడం లేదని అసహనం వ్యక్తం చేశారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో హయత్ నగర్, మన్సూరాబాద్, నాగోల్ డివిజన్లల్లో సరైన డ్రైనేజీ, రోడ్లు, స్ట్రామ్ వాటర్ డ్రైన్ లేకపోవడంతో సమస్యలు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. నగర శివారు కాలనీలు, బస్తీల్లో కూడా మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నానని చెప్పారు. లక్షలాది మంది నివాసముంటున్న దాదాపు 30 కాలనీల ప్రజలు రాకపోకలు సాగిస్తున్న ప్రధాన మార్గంలో కూడా కనీసం రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేయలేదన్నారు. నాగార్జునసాగర్ రోడ్డు నుంచి హయత్‌నగర్‌కు కుమ్మరికుంట, హయత్ నగర్ చెరువు మధ్య ఉన్న 80 నుంచి 100 ఫీట్ల రోడ్డును పునరుద్ధరించేందుకు దాదాపు రూ.6 కోట్లతో త్వరలోనే నిర్మాణ పనులు చేయిస్తానని హామీనిచ్చారు. హయత్ నగర్ డివిజన్‌లో ప్రధానమైన డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఆయా కాలనీవాసులు పాల్గొన్నారు.

# సమానత్వ సాధనే అంబేద్కర్ రచించిన రాజ్యాంగం లక్ష్యం: జస్టిస్ బీఆర్ గవాయ్




సత్యమేవ జయతే - హైదరాబాద్

హైదరాబాద్ : సమానత్వ సాధనే బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ లక్ష్యమని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ అన్నారు. రాజ్యాంగ రూపకల్పనలో అంబేద్కర్ పాత్ర చాలా విలువైందని కొనియాడారు. ఉస్మానియా యూనివర్సిటీలోని ఠాగూర్ ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జస్టిస్ గవాయ్ 'కానిస్ట్యూషన్ ఆఫ్ ఇండియా : ద కాంట్రిబ్యూషన్ ఆఫ్ బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్' అనే అంశంపై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీల హక్కుల కోసం ఆయన ఎంతో తాపత్రయపడ్డారని చెప్పారు. మానవ హక్కుల ఉల్లంఘన జరిగితే నేరుగా భారత అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించవచ్చని రాజ్యాంగంలోని 32వ ఆర్టికల్ పేర్కొన్నారని గుర్తు చేశారు. ఇది రాజ్యాంగానికి ఆత్మ వంటిదని అభిప్రాయపడ్డారు.

ఒకే దేశం %-% ఒకే రాజ్యాంగం ఉండాలని ఆయన గట్టిగా నమ్మారని చెప్పారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చిన ఇన్ని ఏళ్ల కాలంలో అంతర్గతంగా.. బహిర్గతంగా ఎన్నో సమస్యలు వచ్చినా ఒకే రాజ్యాంగం కారణంగానే వాటన్నింటినీ తట్టుకొని శక్తివంతంగా నిలబడిందని పేర్కొన్నారు. రాజ్యాంగంలో ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలు రెండు ఎంతో ప్రధానమైనవి అని చెప్పారు. మరోవైపు భవిష్యత్తు తరాలకు అనుగుణంగా రాజ్యాంగంలో సవరణలు చేసుకునే అవకాశం కల్పించడం గొప్ప విషయం అన్నారు. రాజ్యాంగ స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ఆర్థిక, సామాజిక, రాజకీయ న్యాయం సాధించినప్పుడే సార్థకత లభిస్తుందని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పమిడిఘంటం శ్రీ నరసింహ మాట్లాడుతూ ఓయూకు రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. నిజాం కాలంలో అంబేద్కదర్‌ను హైదరాబాద్ దేశ ప్రధాన న్యాయమూర్తి పదవి ఇస్తామని ఆహ్వానించిన ఆయన తిరస్కరించారని గుర్తు చేశారు. సమానత్వం కోసం పనిచేయడానికి నిర్ణయించుకొని అంబేద్కర్ ముందుకు సాగారని కీర్తించారు. కార్యక్రమంలో పోస్టల్ విభాగం ఆధ్వర్యంలో 'బాబా సాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ %-% కాన్‌స్టిట్యూయెంట్ అసెంబ్లీ %-% కాన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఇండియా' పై ముద్రించిన ప్రత్యేక కవర్, 'ఆర్ట్ అండ్ కాలిగ్రఫీ ఇన్ ద కాన్స్టిట్యూషన్ ఆఫ్ ఇండియా'పై రూపొందించిన పోస్ట్ కార్డ్ చిత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో తెలంగాణ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పాల్, తెలంగాణ హైకోర్టు అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి, పలువురు హైకోర్టు న్యాయమూర్తులు, మాజీ న్యాయమూర్తులు, బార్ అసోసియేషన్ సభ్యులు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, ఓయూ అధికారులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో తండ్రి కొడుకులు మృతి





కొండాపూర్ సత్యమేవ జయతే -మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది.గ్రామానికి చెందిన చాకలి మాణయ్య కొడుకు వెంకటేశం తమ వ్యవసాయ బోరు పైపులు ఇంటిపైన పెడుతుండగా వారి ఇంటి ముందు నుండి వెళ్తున్న విద్యుత్ లైన్ వైర్లు ప్రమాదవశాత్తు పైపులకు తగిలి చాకలి మాణయ్య (46) ఆయన కుమారుడు వెంకటేశం (22)మృతిచెందారు.ఈ సంఘటన పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. తండ్రి కొడుకుల మృతి పట్ల గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.గ్రామస్థులు యువకులు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ శోకాప్తహృదయాలతో అంత్యక్రియల్లో పాల్గొని మృతి చెందిన తండ్రి కొడుకులకు నివాళులు అర్పించారు.

# దేశం లోనే మొట్టమొదటి సారి స్థానిక సంస్థల ఎన్నికల్లో

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్







### మల్లాపూర్ లో కాంగ్రెస్ శ్రేణుల సంబురాలు

### -ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు

మల్లాపూర్ డివిజన్, నాచారం డివిజన్, మీర్పేట్ డివిజన్ లకు చెందిన కాంగ్రెస్ నాయకులు మల్లాపూర్ లోని ఎలిఫెంట్ సర్కిల్ లో పాలాభిషేకం నిర్వహించడం జరిగింది.రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది.ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర క్యాబినెట్ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించేందుకు ఆమోదం తెలుపడం హర్షించదగ్గ విషయం. ఇందుకు మనమంతా కృతజ్ఞత కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, మల్లిఖార్జున ఖర్గే, సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చిత్ర పటాలకు పాలాభిషేకం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మల్లాపూర్,మిర్పేట్,నాచారం డివిజన్ల కాంగ్రెస్ బిసి నాయకులు,సినియర్ నాయకులు,అధ్యక్షులు, మహిళా నాయకురాలు,యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ , ఎస్ సి , ఎస్ టి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## హబ్సిగూడ మలబార్ గోల్డ్ షోరూంలో

# ఆర్టిస్ట్రీ బ్రాండెడ్ జ్యువలరీ షో ప్రదర్శన



హబ్సిగూడ మలబార్ గోల్డ్ డైమండ్స్ షోరూంలో "ఆర్టిస్ట్రీ షో" బ్రాండెడ్ జ్యువలరీ ఒక విశిష్ట ఆభరణాల ప్రదర్శన నిర్వహించారు.ఈ ప్రదర్శనలో భాగంగా బంగారం, వజ్రాభరణాలు మరియు జాతి రత్నాభరణాలను ప్రదర్శన నిర్వహించారు.ఈ ఆభరణాలు అద్వితీయమైన కళానైపుణ్యతతో అంతులేని హుందాతనంతో కూడినవి. నగిషీ చెక్కిన ప్రతి ఆభరణం తయారు చేసిన వారి అనుభవం ఇంకా కళాత్మకతకి నిదర్శనంగా నిలుస్తుంది.ఈ ఆర్టిస్ట్రీ షోని ముఖ్య అతిధులు శ్రేయోభిలాషులు మరియు మలబార్ గోల్డ్ %ఃడ% డైమండ్స్ ప్రతినిధుల సమక్షంలో ప్రారంభించారు.ఆర్టిస్ట్రీ షోలో ప్రత్యేక ఆకర్షణలుగా మలబార్ గోల్డ్ %ఃడ% డైమండ్స్ వారి బ్రాండుల సమాహారం "మైన్" ధ్రువీకరించిన వజ్రాభరణాలు, వివాహం మరియు పార్టీ సంబరాల కోసం, "ఎరా" అన్కట్ వజ్రాలతో పొదిగిన విశిష్ట శ్రేణి, "ప్రెష్యా" జాతిరత్నాభరణాల సముదాయం, "ఎత్నిక్స్" హస్తకళా నైపుణ్యతతో తయారైన ఆభరణాలు, "జోల్" అధునాతన డిజైన్లతో తేలికపాటి ఆభరణాలను ఇష్టపడే మగువల మనసులు దోచుకుంటాయి, "డివైన్" భారతీయ ప్రాచీన సంప్రదాయం వ్యక్తం చేసే ఆభరణాలు ఇంకా చిన్నారుల కోసం "స్టార్లెట్" పిల్లల ఆభరణాలు సమకూర్చారు. ఈ ప్రదర్శన మలబార్ గోల్డ్ %ఃడ% డైమండ్స్ హబ్సిగూడ షోరూంలో 11 జూలై నుండి 14 జూలై, 2025 వరకు నిర్వహించబడుతుందని షోరూం ప్రతినిధులు తెలిపారు.ఈ "ఆర్టిస్ట్రీ షో సందర్భంగా ప్రతి కొనుగోలు పై ప్రత్యేక ఆఫర్లను పొందవచ్చునని తెలిపారు.బంగారు ఆభరణాల, రత్నాభరణాల తరుగు చార్జీలపై ఫ్లాట్ 30% తగ్గింపు, మరియు వజ్రాభరణాల వజ్రాల విలువపై 30% వరకు తగ్గింపు ఉందని అన్నారు.మలబార్ గోల్డ్ %ఃడ% డైమండ్స్ నిబద్ధతలో భాగంగా, తమ వినియోగదారులకు 11 న్యాయమైన వాగ్దానాలను అందిస్తుంది. ఖచ్చితమైన తయారీ ధర, రాళ్ల బరువు, నికర బరువు మరియు ఆభరణాల రాళ్ల విలువతో కూడిన పారదర్శక ధరల పట్టి, ఆభరణాలకు జీవితకాల ఉచిత నిర్వహణ, పాత బంగారు ఆభరణాలను తిరిగి విక్రయించేటప్పుడు బంగారానికి 100 శాతం విలువ మరియు బంగారం మార్పిడిపై శూన్య తగ్గింపు, వజ్రాభరణాల మార్పిడి పై 100 శాతం విలువ, నూరు శాతం బి.ఐ.ఎస్ హాల్ మార్క్ తో ధృవీకరించబడిన స్వచ్ఛమైన హెచ్ యుఐడి బంగారం, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా 28-పాయింట్ల నాణ్యత పరీక్షలు నిర్వహించిన ఐజిఐ మరియు జిఐఎ ధృవీకరించిన వజ్రాభరణాలు, బైబ్యాక్ గ్యారెంటీ, నాణ్యతను తనిఖీ చేయడానికి క్యారెట్ ఎనలైజర్, జీవితకాల నిర్వహణ మరియు బాధ్యతాయుతమైన మూలాల నుండి బంగారం సేకరణ వంటి వాగ్దానాలను ఇస్తున్నామని తెలిపారు.



## ఏఐసీసీ సెక్రెటరీ విశ్వనాథన్ ను కలిసిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు గడ్డం రవికుమార్

### నియోజకవర్గంలోని బీసీలకు న్యాయం చేయాలని కోరిన రవికుమార్

ఏఐసిసి సెక్రెటరీ తెలంగాణ ఇన్చార్జ్ విశ్వనాథన్, కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్ లను శనివారం గాంధీభవన్ లో కలిసి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ లో బీసీలకు లకు న్యాయం చేయాలని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు గడ్డం రవికుమార్ కోరారు. రాహుల్ గాంధీ , సీఎం రేవంత్ రెడ్డి లు బీసీల అభ్యున్నతి కొరకై పాటుపడుతున్న నేపథ్యంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు పరచడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విజయం సాధించిందని గడ్డం రవికుమార్ పేర్కొన్నారు . దీనిలో భాగంగా ఉప్పల్ నియోజకవర్గం లో బీసీలకు ఉన్నత స్థాయి పదవులు కల్పించాలని ఆయన కోరారు. స్పందించిన తెలంగాణ ఇన్చార్జి విశ్వనాథన్ ఉప్పల్ నియోజకవర్గం బీసీలకు సముచిత స్థానం కల్పిస్తానని హామీ ఇచ్చినట్లు గడ్డం రవికుమార్ తెలిపారు. బీసీలకు న్యాయం చేకూర్చేందుకే 42 శాతం రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు రిజర్వేషన్ కల్పించేందుకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.

